నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
మంగళవారం డిసెంబర్ 03, 2024 www.navatelangana.com

పని ప్రదేశాలలో మహిళలకు భద్రత కల్పించాలి

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి



నవతెలంగాణ-వరంగల్

భారతదేశ వ్యాప్తంగా మహిళలు, పిల్లలపై రోజురోజుకు పెరుగుతున్న హింస, దాడులు అరికట్టాలని, పని ప్రదేశాలలో మహిళలకు భద్రత కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ శ్రామిక మహిళల పట్ల వివక్షను రూపుమాపాలని, పని భద్రత కల్పిస్తూ కనీస వేతనాలు చెల్లించాలని, సామాజిక భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



అంగడి వద్ద ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ - పర్వతగిరి

మండల కేంద్రం లోని స్థానిక అంగడి వద్ద ట్రాఫిక్ సమస్యలు అధికమవుతున్నాయి. ప్రతీ సోమవారం మండల కేంద్రంలో జరిగే అంగడి వద్ద ప్రతీసారి ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నా అధికారులు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం మండల అభివృద్ధి అధికారి స్పందించి ఆదేశాలు జారీ చేశారు కాని కొద్ది రోజుల వరకు మాత్రమే కొనసాగిందని, మళ్ళీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నచందంగా తయారైందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. సోమవారం జరిగిన అంగడి వద్ద ప్రధాన రోడ్డుపై రెండు పెద్ద వాహనాలు అలాగే కొన్ని చిరు దుకాణాలు, పండ్లు, కూరగాయల కొట్టులు ఏర్పాటు చేసుకోవడంతో జనం ఒకే సారి రావడం వలన 45 నిమిషాల సేపు ట్రాఫిక్ స్తంభించింది. ప్రతి సోమవారం రోజు ఇదే విధంగా వాహన దారులు, అంగడికి వచ్చే సామాన్య ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో పలు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుని సత్వరమే పరిష్కార మార్గం చూపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మండల స్థాయి గణిత ప్రతిభా పోటీలు...



నవతెలంగాణ- చెన్నారావుపేట

మండల కేంద్రంలోని హైస్కూల్‌లో మండల స్థాయి విద్యార్థులకు గణిత ప్రతిభా పోటీలను నిర్వహించారు. సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.పాపమ్మ అధ్యక్షతన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి బైరి సరళ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంఈవో సరళ మాట్లాడుతూ విద్యార్థులకు గణితం పట్ల పూర్తి అవగాహన కలిగి గణిత ప్రతిభా పోటీలలో పాల్గొని గణితంపై పట్టు సాధించాలని విద్యార్థులకు సూచించారు. గణిత ప్రతిభా పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన విజేతలు డిసెంబర్ 11న మామునూరు క్యాంప్ హైస్కూల్‌లో నిర్వహించే జిల్లా స్థాయి గణిత ప్రతిభా పోటీలలో పాల్గొనాలన్నారు. ఈకార్యక్రమంలో గణిత ఫోరమ్ మండల ప్రధాన కార్యదర్శి అంగోతు భద్రయ్య, స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదునూరి రవీందర్ రెడ్డి, గణిత ఫోరమ్ సభ్యులు కొక్కొండ రజిని, పుల్లూరి జగన్మోహన్, సతీష్ కుమార్, రమేష్, షరీఫ్, రజిత, సీఆర్పీ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ మహిళల చెస్ టోర్నమెంట్‌కు దేవిక ఎంపిక



నవతెలంగాణ-సంగెం

విశాఖపట్నం గీతం యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగే ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ మహిళల చెస్ టోర్నమెంట్‌కు మండలంలోని రాంచంద్రాపురం గ్రామానికి చెందిన బోగోజు దేవిక ఎంపికయ్యారు. ఆమె ఈనెల 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరిగే చెస్ పోటీలలో కాకతీయ యూనివర్సిటీ నుండి పాల్గొననున్నారు. ఈసందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ జయశ్రీ దిలీప్‌కుమార్, మాజీ ఎంపీటీసీలు రజిత రాజు, కత్తి రమేష్, నగదు ప్రోత్సాహకాన్ని అందించి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశీస్సులు అందజేశారు. ఈకార్యక్రమంలో రుషగాని రమేష్, కేర్ల బుచ్చయ్య, అంబటి ఐలేశం, గ్రామపెద్దలు, బంధువులు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. కోచ్ గోగు నారాయణను కూడా అభినందించారు.

పద్మావతి మహిళా కళాశాల విద్యార్థినిలకు బ్రాంజ్ మెడల్స్ ప్రధానం..



నవతెలంగాణ-వరంగల్

స్థానిక పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ 8 1 గర్ల్స్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ డే ను పురస్కరించుకొని ఎన్‌సీసీ ర్యాలీని నిర్వహించారు. ఇదే కళాశాలలో బీకాం సీఏ ద్వితీయ సంవత్సరంలో చదువుతున్న మన్సూరా ఆసిబ్ ఎన్‌సీ సీ హైదరాబాద్‌లో నిర్వహించిన సీనియర్ స్టేట్ మీట్‌లో పాల్గొని బ్రాంజ్ మెడల్‌ను సాధించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, ధ్రువ విద్యాసంస్థల డైరెక్టర్ సంపత్ విద్యార్థులకు ఎయిడ్స్ డే ప్రాముఖ్యత గురించి వివరించారు. ధ్రువ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ధ్రువ విద్యాసంస్థల డైరెక్టర్ (ధ్రువ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ధ్రువ విద్యాసంస్థల డైరెక్టర్ సతీష్ మాట్లాడుతూ తమ ఎన్‌సీ సీ ప్రతి పోటీలోనూ అద్భుతమైన ప్రతిభలో మెడల్స్‌ను సాధిస్తున్నారని తెలిపారు. ఈకార్య క్రమంలో ఎక్స్ క్యాప్టెన్ పారిజాతం, వైస్ ప్రిన్సిపాల్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు తక్షణమే న్యాయం చేయాలి

నవతెలంగాణ- పర్వతగిరి



రైతు పండుగలో కౌలు రైతులకు తక్షణమే న్యాయం చేయాలని అఖిలభారత రైతు సంయుక్త సభ వరంగల్ జిల్లా కన్వీనర్ వల్లందాస్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత సంవత్సరం క్రితం పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కౌలు రైతులను గుర్తించి వారికి అన్ని ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని రాతపూర్వకమైన హామీ ఇచ్చారన్నారు. ఆరు గ్యారెంటీలలో కూడా కౌలు రైతులను జోడించిన కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతులకు తక్షణమే న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన కౌలు రైతులకు కూడా రైతు భరోసా ద్వారా ఎకరానికి రూ.12 వేలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ కౌలు రైతులకు హామీ ఇవ్వడంతో కౌలు రైతులందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతు పండుగ పేరుతో కౌలు రైతులను విస్మరించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులను కౌలు రైతుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే రైతులకు పంట పెట్టుబడి కోసం రైతు భరోసా పథకం ద్వారా రైతుల బ్యాంక్ అకౌంట్ లో డబ్బులు జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి..

కలెక్టర్ డాక్టర్ సత్య శారద
ప్రజావాణికి వినతుల వెల్లువ..



నవతెలంగాణ-వరంగల్

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. సోమవారం కార్యాలయం సమావేశ మందిరంలో ప్రజావాణికి వినతులు వెల్లువెత్తాయి. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్‌రెడ్డి, ఉమారాణిలు, డీఆర్‌డీవో కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్‌రెడ్డిలు పాల్గొని ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులు 10,011 కాగా 9,347 దరఖాస్తులను పరిష్కరించడమైనదని, ఈ రోజు జరిగిన ప్రజావాణి దరఖాస్తులో కలిపి 772 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 108 దరఖాస్తులు వచ్చాయని ఎక్కువగా భూసంబంధిత సమస్యలపై 53 దరఖాస్తులు రాగా, జిల్లా కలెక్టరేట్ సూపరింటెండెంట్-6, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ-5, పోలీస్‌శాఖ-2, జిల్లా విద్యాశాఖ-4, జిల్లా, వ్యవసాయశాఖ-1, జీడబ్ల్యూసి-8, రీజనల్ కో-ఆర్డినేటర్‌లు-1, జిల్లా ఉపాధి శాఖ-2, డిస్ట్రిక్ సివిల్ సప్లై-3, డీఆర్‌డీవో-17, లీడ్ బ్యాంకు మేనేజర్-2, జిల్లా పంచాయతీ శాఖ-2, బీసీ సంక్షేమ శాఖ 1, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్-1 దరఖాస్తులు వచ్చాయని వాటిని సంబంధిత జిల్లా అధికారులు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా కందగట్ల నరహరి నియాకం

నవతెలంగాణ-సంగెం



తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా మండల కేంద్రానికి చెందిన కందగట్ల నరహరిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన అధికార ప్రతినిధి కందగట్ల నరహరి మాట్లాడుతూ పద్మశాలీల అభ్యున్నతికి పాటుపడుతానని, పద్మశాలీల అభివృద్ధి కోసం, పద్మశాలీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. నానియమానికి సహకరించిన అఖిల భారత పద్మశాలీ సంఘం మాజీ అధ్యక్షులు ఈగ మల్లేశం, తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ బాల్నే శరత్‌బాబులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నిందితుడిని అరెస్ట్ చేయాలి

కేవీపీఎస్ నిరసన



నవతెలంగాణ-వరంగల్/కాశిబుగ్గ

తనకు నచ్చిన వ్యక్తిని కులాంతర వివాహం చేసు కున్న నాగమణిని హత్య చేసిన ఆమె సోదరుడు పరమేష్‌ను వెంటనే అరెస్టు చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వ హించారు. శాస్త్ర సాంకేతిక రంగంలో దేశం పరుగులు పెడుతున్న క్రమంలో కులాంతర వివాహం చేసుకోవడం నేరమన్నట్లుగా కులదురహంకారాహ త్యలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఏదో ఒకచోట కులాంతర వివాహం చేసుకున్న జంటలపై దాడులు, హత్యలు చోటు చేసుకుంటున్నాయన్నారు. రాయపోల్‌లోనూ నాగమణి తనకు నచ్చిన వ్యక్తిని కులాంతర వివాహం చేసుకోవడం నేరమన్నట్లుగా ఆమె సోదరుడు ఆస్తిని లాక్కోవడమే కాకుండా ఒంటరిగా తన కానిస్టేబుల్ విధులకు వెళుతున్న నాగమణి వెంబడించి వేట కొడవలితో నరికి చంపడం సభ్య సమాజం తలదించుకునే విధంగాఉందన్నారు. వెంటనే అతన్ని అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు మేకల లింగయ్య, బాబు, సంజీవ, దివ్య, శివ, ఎలిషా, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు జయప్రదం



సహకరించిన వారందరికీ కతజ్ఞతలు
సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈసెంపెల్లి బాబు

నవతెలంగాణ-నర్సంపేట

ఈనెల 29, 30 తేదీలలో నర్సంపేట పట్టణంలో నిర్వహించిన సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా 20వ మహాసభలు జయప్రదానికి సహాయ సహకారాలు అందించిన వారికి సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈసంపెల్లి బాబు కృతజ్ఞతలు చెప్పారు. సోమవారం పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో బాబు మాట్లాడారు. నర్సంపేట పట్టణంలో వరంగల్ జిల్లా మహాసభలు 1995 సంవత్సరంలో దాదాపు 30 సంవత్సరాల తర్వాత నర్సంపేట పట్టణంలో నిర్వహించారని తదుపరి ఈనెల 29, 30న వరంగల్ జిల్లా 20వ మహాసభలు విజయవంతంగా ముగిశాయన్నారు. ఈమహాసభలకు సహాయసహకారాలు అందించిన ప్రజలకు, వ్యాపారులకు, మున్సిపల్ అధికారులకు, పోలీసులకు, పత్రిక విలేకరులకు, పార్టీ సానుభూతిపరులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు కాలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు, ఉద్యమాలు, నిర్వహిస్తామని అందుకోసం ఈమహాసభలు వేదిక అయ్యాయన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో కమ్యూనిస్టులకే పూర్వ వైభవం తీసుకురావడం కోసం ఈమహాసభల ఉత్సాహంతో కార్యకర్తలు పని చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు భూక్య సమ్మయ్య, కొరబోయిన కుమారస్వామి, నమిండ్ల స్వామి, పరికి మధుకర్, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీద బాలకృష్ణ కందికొండ రాజు, బొడిగే సమ్మయ్య, కలకోట అనిల్, ఎండీ.ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, గంగారపు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 6న జరిగే ర్యాలీ సభను జయప్రదం చేయండి

లిబరేషన్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మూర్తి

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ పరిధిలోని ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 6న లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే ర్యాలీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు నైనాలశెట్టి మూర్తి పిలుపునిచ్చారు. సోమవారం పోచమ్మ మైదాన్ కమిటీ హాల్‌లో అక్కెనపల్లి యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశానికి లిబరేషన్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు నైనాలశెట్టి మూర్తి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజాలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 6న ఆజంజాహి మిల్ గ్రౌండ్ నుండి పోచమ్మ మైదాన్ వరకు జరిగే ర్యాలీ బహిరంగ సభలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం నిత్యవసర సరుకుల ధరలు పెంచుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టుతుందన్నారు. బహిరంగ సభకు లిబరేషన్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దీపాంకార్ భట్టాచార్య ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రొయ్యల రాజు, గోల్కొండ కుమార్, జిల్లా నాయకులు రవిరాకుల ప్రసంగి, జన్ను ప్రవీణ్, ఎస్‌కే. ఏనుగంటి రాజలింగం, సమ్మయ్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



వేగవంతంగా ప్రజా సమస్యలను పరిష్కరించాలి..

బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

వేగవంతంగా ప్రజా సమస్యలను పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని వివిధ సంబంధ సమస్యల పరిష్కారం కోసం స్వీకరించిన దరఖాస్తులను పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.

చీకట్లో బల్దియా ప్రజావాణి..

వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో చాలాసార్లు విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో అధికారులతో పాటు తమ సమస్యల పరిష్కారం కోసం కమిషనర్‌కు వినతిపత్రం అందజేయడానికి వచ్చిన బాధితులు సైతం ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



ప్రజావాణిలో ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్..!

బల్దియా పరిధిలో ప్లాస్టిక్ నివారణ కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి ప్లాస్టిక్ నియంత్రించడం ఒక విభాగాన్ని ఏర్పాటుచేసి ప్లాస్టిక్ రహితంగా ఉండేందుకు అనేక కార్యక్రమాలు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని అంటున్న అధికారులు సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్లాస్టిక్ బాటిల్ వాటర్ తాగడంను చూసిన పలువురు అందరికీ ప్లాస్టిక్ రహితంగా ఉండాలని అవగాహన చేసిన అధికారులు ప్లాస్టిక్ బాటిళ్లను ఉపయోగించడం పట్ల పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

స్వీకరించిన ఫిర్యాదులు

ఇంజనీరింగ్-16,హెల్త్, సానిటేషన్-06, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)-02, టౌన్ ప్లానింగ్-39, మంచినీటి సరఫరా-02, సాధారణ విభాగం-01, మొత్తం 66లను స్వీకరించారు. ఈకార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, హెచ్ఓ రమేష్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్‌వో శంకర్ లింగం, ఇన్‌ఛార్జ సీపీ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్‌లు కృష్ణారెడ్డి, ప్రసన్నరాణి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో మదర్స్ ల్యాండ్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ -నర్సంపేట



జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మదర్స్ ల్యాండ్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బీఎంఆర్ కరాటే అకాడమీ వరంగల్ లోని జకరయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రెండవ జాతీయస్థాయి కరాటే పోటీల్లో పలు రాష్ట్రాల కరాటే మాస్టర్‌లు 2000 మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో నర్సంపేట మదర్స్ ల్యాండ్ హై స్కూల్ కరాటే విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలిచారని పాఠశాల చైర్మన్ పి.రమేష్ తెలిపారు. కరాటే పోటీలలో 12 సంవత్సరాల బాలురు కటాస్ విభాగంలో బి. గణేష్ ఎం.కార్తీక్ గోల్డ్ మెడల్ సాధించగా డి.చరణ్, డి.సాయితేజ ఎన్.తేజ పి.హర్షిత్‌రావు, కె.వరుణ్‌తేజలు సిల్వర్ మెడల్స్ సాధించారని చెప్పారు. కరాటే పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను మదర్స్ ల్యాండ్ స్కూల్ చైర్మన్ ప్రిన్సిపాల్ పి.నవిత తదితర ఉపాధ్యాయ బృందం అభినందించారు. కరాటేలో శిక్షణ ఇచ్చిన మదర్స్ ల్యాండ్ హై స్కూల్ కరాటే కోచ్ షేక్ జానీ మాస్టర్‌కు బెస్ట్ కోచింగ్ అవార్డు రావడం హర్షణీయమన్నారు..

జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన తోపనపల్లి విద్యార్థులు

నవతెలంగాణ-నెక్కొండ



హనుమకొండలోని జక్రీయ ఫంక్షన్ హాల్‌లో బీఎస్ఆర్ కరాటే అకాడమీ నిర్వహించిన రెండవ జాతీయ స్థాయి కరాటే , కుంగ్‌ఫూ మాస్టర్ సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో మండలంలోని తోపనపల్లి విద్యార్థులు ప్రతిభచాటి బహుమతులు అందుకున్నారు. జాతీయస్థాయి కరాటే కుంగ్ -ఫు స్పారింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో నెక్కొండ మండలం తోపనపల్లి గ్రామానికి చెందిన స్పార్క్ కుంగ్‌ఫూ అకాడమీ విద్యార్థినిలు చెన్న భోయిన అక్షిత, శ్రీజ మొదటి బహుమతి గోల్డ్ మెడల్ సాధించగా, రెండవ బహుమతి సిల్వర్ మెడల్ బానోతు అంజలిలు సాధించారు. వీరికి శిక్షణనిచ్చిన కుంగ్-ఫూ కరాటే కోచ్ రాజును స్పార్క్ కుంగ్-ఫూ వరంగల్ జిల్లా సీనియర్ మాస్టర్లు ఆర్.కోటేశ్వర్, యాకూబ్ లు అభినందించారు.

సీఎం కప్ పోటీల నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష

నవతెలంగాణ - పర్వతగిరి



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో శంకర్ నాయక్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో చీఫ్ మినిస్టర్ కప్ పోటీల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈసమీక్షా సమావేశంలో భాగంగా మాట్లాడుతూ చీఫ్ మినిస్టర్ కప్ షెడ్యూల్ ప్రకారం గ్రామ పంచాయతీలలో డిసెంబర్ 7, 8 వ తేదీల్లో నిర్వహించాలని, మండల స్థాయిలో డిసెంబర్ 10 నుండి 12 వరకు నిర్వహిస్తామని, జిల్లా స్థాయిలో డిసెంబర్ 16 నుండి 21 వరకు అలాగే రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 27 నుండి జనవరి 2, 2025 వరకు నిర్వహిస్తారని చెప్పారు. సీఎం కప్‌లో అథ్లెటిక్స్, ఫుట్ బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, యోగా మొదలగు విభాగాల్లో ఆటల పోటీలు నిర్వహించాలని కోరారు. గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శి చైర్మన్‌గా, హెడ్ మాస్టర్ లేదా ప్రిన్సిపాల్, మెంబర్ కన్వీనర్‌గా, పీఈటీ, పీడీ, సీనియర్ ప్లేయర్, వీఆర్వో లేదా వీఆర్ఏ మెంబర్స్‌గా ఈ కప్ నిర్వాహణ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈపోటీల్లో పాల్గొనే అభ్యర్థులు గ్రామ కమిటీకి ఎంట్రీ ఫామ్ నింపి ఇవ్వాలని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంపీవో పాక శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ హారతి, ఎఎస్సై రవీందర్‌రెడ్డి, పీడీలు అనిల్ కుమార్, సురేష్, ఎండీ.పాషా, పీఈటీలు వెంకటేశ్వర్లు, విజయ లక్ష్మి, చందూలాల్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


నేటి దివ్యాంగుల దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-వరంగల్



ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో మంగళవారం(నేడు) నిర్వహించనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల వ్యవస్థాపకులు ,అధ్యక్షులు మహమ్మద్ అజీమ్ పిలుపునిచ్చారు. వరంగల్ పాపయ్యపేట చమన్ లో ఆయన మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి దివ్యాంగులు అధిక సంఖ్యలో హాజారు కావాలని కోరారు. ఈకార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ సత్యశారదలు హాజరుకానున్నారని తెలిపారు.

పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి



నవతెలంగాణ - పర్వతగిరి

పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఇస్లావత్ తండా గ్రామ మాజీ సర్పంచ్ ఇస్లావత్ రమేష్ కోరారు. మండలంలోని దౌలత్ నగర్ గ్రామపంచాయతీలో ఇంటిపన్ను, నల్ల పన్ను సకాలంలో కట్టి గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. మన ఊరు-మన వాడను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని అన్నారు. ఈకార్యక్రమంలో మల్టీ పర్పస్ వర్కర్ బొమ్మెర సుధాకర్, బత్తిని రాజు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలపై కార్మికులకు అవగాహన



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రంలోని గ్రానైట్ కార్మికులకు, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్సై గోదారి రాజకుమార్‌లు అవగాహన కల్పించారు. సుమారు 45 గ్రానైట్ కంపెనీల్లో పని చేస్తున్న 400 మందికి మత్తుపదార్థాలు, గంజాయి, గుట్కాల పై అవగాహన కల్పించారు. కూలి చేసుకుని జీవనం సాగించే వారికి చెడు అలవాట్లకు లోనుకాకూడదని హితవు పలికారు. ఉత్తర ప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా రాష్ట్రాల నుండి కుటుంబాలబాగు కోసం వచ్చి పనిచేస్తున్న వారికి పలుసూచనలు చేశారు. యజమాన్యానికి తమ కంపెనీలో పనిచేస్తున్న వారిపేరు, ఆధార్‌కార్డు, ఫోన్ నెంబర్, రిజిస్టర్‌లో నమోదు చేసి పోలీస్ స్టేషన్‌లో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ విటల్, సోమునాయక్, తిరుపతి, తదితరులున్నారు.

గొల్ల కురుమలను విస్మరిస్తున్న ప్రభుత్వం



నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలను పూర్తిగా విస్మరిస్తుందని జీఎంపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోటు రాజ్‌కుమార్‌యాదవ్ అన్నారు. గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం డిప్యూటీ తహసీల్దార్ ప్రభావతికి పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని జీఎంపీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు రెండో విడత గొర్రెలను పంపిణీ చేస్తామని ప్రకటించి ఏడాది సమీపిస్తున్నా ఇంకా అమలు చేయలేదని విమర్శించారు. 50ఏళ్ల నిండిన గొర్ల కాపర్లకు నెలకు రూ.5వేలు పెన్షన్, రాష్ట్రంలోని గొర్రెలకు, మేకలకు ప్రభుత్వం ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని, ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. గొల్ల కురుమలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ఈనెల 9న చేపట్టనున్న ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమం గొర్రెల మేకల దారులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నర సయ్య, మండల సహాయకార్యదర్శి చిలుకల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివితే ఉత్తమ ఫలితాలు

- హసన్‌పర్తి ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని హసన్‌పర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో హసన్‌పర్తి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు కృపాకర్ నేతృత్వంలో ఎంపీడీవో చేతుల మీదుగా 10వతరగతి విద్యార్థులకు ప్రతి రోజు సాయంత్రం క్లాసుల్లో నెల రోజులపాటు పండ్లు అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ విద్యార్థులు మరింత శ్రద్ధ వహించి నూరు శాతం ఫలితాలు సాధించడానికి శ్రమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి మండల లయన్స్ సెక్రటరీ కుమారస్వామి, ట్రెజరర్ బి.శేఖర్, జిల్లానాయకత్వ సమన్వయకర్త డాక్టర్ అజిత్ కుమార్, ప్రధానోపాధ్యాయులు సుమాదేవిలు పాల్గొనగా ప్రభుత్వ బాలికల పాఠశాల అభివృద్ధిలో నిరంతరం కృషి చేస్తామని లయన్స్ క్లబ్ నిర్వాహకులు తెలిపారు.

మృతుని కుటుంబానికి రణధీర్‌రెడ్డి చేయూత



నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని అక్కంపేటకు చెందిన మాదాసి రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర యువజన నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, మృతుని కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రణధీర్‌రెడ్డి మాట్లాడుతూ మృతుని కుటుంబానికి ప్రభుత్వం నుండి అన్నివిధాలుగా అండదండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపి మల్లికార్జున్, స్థానిక గ్రామ అధ్యక్షుడు ముద్దం కృష్ణంరాజు, మండల పార్టీ యూత్ కార్యదర్శి మంగ రాజు, కమలాకర్‌రెడ్డి, దురుశెట్టి శ్రవణ్, కాంగ్రెస్ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ రేగుల రాజేష్, నగనబోయిన కుమారస్వామి, అనిల్, జిల్లెల్ల చిన్న, పోలేపాక వినోద్, మాదాసిఅనిల్, టోని, నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

మేధా కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థుల ర్యాలీ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజీపేట్ రహమత్ నగర్‌లోని మేధా కాన్సెప్ట్ హైస్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కాలుష్యం వలన జరిగే నష్టాలను కాలుష్య నివారణకు తీసుకోవాల్సిన చర్యలను ప్లకార్డులతో ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీచేశారు ఈ కార్యక్రమంవలన విద్యార్థులకు, ప్రజలకు పర్యావరణ పరిరక్షణ పట్ల, సమాజం పట్ల అవగహన కల్గి బాధ్యతాయుతంగా ఉంటారని పాఠశాల చైర్మన్ డాక్టర్ వి మధుకర్ రెడ్డి తెలిపారు.

ఇన్‌స్పైర్ ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు



నవతెలంగాణ-ధర్మసాగర్

హనుమకొండ జిల్లా స్థాయి ఇన్స్పైర్ సైన్స్ ప్రాజెక్ట్ ప్రదర్శనలో ధర్మసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని, మధుప్రియ ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాశం తెలిపారు. వరిసంచుల్లో లోడ్ చేయడానికి ఒ కలిష్ఠ (లిఫ్టఫర్‌ప్యాడి బ్యాగ్స్‌లోడింగ్) అనే ప్రాజెక్టు అంశాన్ని పాఠశాలలో విద్యార్థుల ముందు, రైతులు ధాన్యాన్ని సులభతరంగా సంచుల్లోకి ఎలా పంపగలరు అని చెప్పే లిఫ్ట్‌వర్కింగ్ మోడల్‌ను సోమవారం ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం ధర్మప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హనుమకొండ జిల్లా స్థాయి సైన్స్ఎగ్జిబిషన్, ఇన్‌స్పైర్ లో పాల్గొన్న విద్యార్థులు మధుప్రియ, రిత్విక, కార్తీక్, మనోజులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ విద్యార్థుల గైడ్‌లు సైన్స్ ఉపాధ్యాయులు కవిత, సురేష్‌లను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజా, రాజమ్మ, కిరణ్మయి, రామకృష్ణ , ప్రసన్నలు తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో మేధా కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హన్మకొండలోని జక్రియా ఫంక్షన్ హల్ లో ఆదివారం బిఎంఆర్ కరాటే డూ -మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో 2వ జాతీయ స్థాయి లెవెల్ ఓపెన్ కరాటేకుంగ్-ఫూ ఛాంపియన్ షిప్ 2024 నిర్వహించిగా కరాటే పోటీలో కాజిపేట రహమత్‌నగర్‌లోని మేధా కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు పథకాలతో పాటు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించి ప్రతిభను చాటారు. ఈ పోటీలో స్కూల్ నుంచి 16 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో ఏడుగురు విద్యార్థులు బంగారు పతకాలు, ముగ్గురు విద్యార్థులు సిల్వర్, ఆరుగురు విద్యార్థులు బ్రాంజ్ పథకాలు సాధించారు. పథకాలతో పాటు ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ వి.మధుకర్ రెడ్డి అభినందించారు.

అవకాశాల సద్వినియోగంతో లక్ష్యాలను సాధించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

విద్య, ఉద్యోగ రంగాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని లక్ష్యాలను సాధిచాలని హనుమకొండ కలెక్టర్ పీ.ప్రావీణ్య పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా షెడ్యూల్ కులాల అధ్యయన కేంద్రం హనుమకొండలో ఉచిత కోచింగ్ తీసుకొని ఉద్యోగాలు సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వికలాంగులు వివిధ రంగాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినవారిని అధ్యయన కేంద్రం చైర్మన్, కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందించి సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి నిరుద్యోగులు ఉచిత కోచింగ్ సద్వినియోగం చేసుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించే దిశలో వీరు ముందున్నారన్నారు. షెడ్యూల్ కులాల అధ్యయన కేంద్రం ఎంతోమంది పేదనిరుద్యోగులకు ఉన్నత ఉద్యోగ అవకాశాల కోసం ఉచిత కోచింగ్ ఉపయోగపడుతుందన్నారు. ఉద్యోగ అవకాశాలు సాధించే దిశలో చదవాలని, కోచింగ్ తీసుకున్న ప్రతీవిద్యార్థి ఉద్యోగం సాధించే దిశలో వెళ్లాలని ఆత్మవిశ్వాసంతో నిరంతరం చదివి వివిధ రంగా లలో ఉద్యోగాల్లో విజయపథంలో ముందు ఉండాలన్నారు.ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ ఉచిత కోచింగ్‌ను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వికలాంగుల నిరుద్యోగులు సద్వినియో గం చేసుకొని ఉద్యోగ అవకాశాల కోసం నిరంతరం కష్టపడాలన్నారు.

ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల హనుమకొండ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఎ.శ్రీలత, ఉమ్మడి వరంగల్ జిల్లా షెడ్యూల్ కులాల అధ్యయన కేంద్రం సంచాలకులు డాక్టర్ కె.జగన్‌మోహన్, హనుమకొండ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి కె.కష్ణ, ఉద్యోగాలు సాధించిన రాజేందర్, రమేష్, పి.సునీల్, పి.సంధ్య, రాకేష్, రాజశేఖర్, ఎం.మౌనిక, బి.కిరణ్ , సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆశవర్కర్లకు పెండింగ్ పారితోషికాలు వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్
- డీఎంహెచ్ ఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ ధర్నా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ జిల్లాలో 2024 డిసెంబరు 2 నుండి 15 వరకు లెప్రసీ సర్వే చేయాలని ఆశా వర్కర్లను ప్రభుత్వం నిర్దేశించిన క్రమంలో ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న మూడేళ్ల లెప్రెసీ, టీబీ, పల్స్ పోలియో, ఎన్సీడీ బకాయిలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ హనుమకొండ జిల్లాకమిటీ ఆధ్వర్యంలో డీఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట 3 గంటల పాటు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆశా యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ గతమూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న లెప్రసీ, టీబీ, పల్స్‌పోలియో, ఎన్సీడీ పారితోషికాలు ఆశా వర్కర్లకు వెంటనే చెల్లించాలని లేకపోతే సర్వే చేయమని డీఎంహెచ్ఓకు తేల్చి చెప్పారు. ఆశాలు ప్రధానంగా ఏ, ఏఎన్సి లక్ష్యాలతో ఆశా వర్కర్లపై అధికంగా ఒత్తిడి ఉంటుందని, లక్ష్యాలు తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లతో అన్ని రకాల పనులను చేయించుకుంటున్న ప్రభుత్వం ఎందుకు నిర్ణీత వేతనం ఇవ్వడంలేదని వారు ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆశాలందరికీ కూడా కనీస వేతనాన్ని ఇవ్వాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 3న అన్ని పీహెచ్‌సీల ముందు ధర్నా, 4న జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపడుతున్నట్టు రాగుల రమేష్, కాసు మాధవి తెలిపారు.

ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ ఆశ వర్కర్లకు చెల్లించాల్సిన బకాయి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతూ మిగతా సమస్యల పరిష్కారం కో సం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కే.కల్పన, రజిత, పుతిలి, గంగ, జమున, శ్రీవాణి, నవమని, సంధ్య,రమ,కవిత,శోభ లతో పాటు 300 మంది ఆశాలు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌ను తొలగించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి



నవతెలంగాణ-సుబేదారి

ప్రజల ఆరోగ్యాలను నాశనం చేస్తూ ప్రజలు తినే ఆహార పదార్థాల తయారీలో శుభ్రత పాటించకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని అనేకసార్లు హనుమకొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ, అండ్ కంట్రోల్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేసిన, పట్టించుకోవడంలేదని, వారికి అండగా నిలబడుతూ వత్తాసు పలికే విధంగా వ్యవరిస్తున్న ఫుడ్ సేఫ్టీ అండ్ కంట్రోల్ ఇన్స్ స్పెక్టర్ పై చర్యలు తీసుకోని, బదిలీ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. తిరుపతి, జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్‌లు హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఏ.వెంకట్ రెడ్డికు వినతిపత్రం అందజేశారు. హనుమకొండ నగరంలో హోటల్, బిర్యానీ, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బేకరీలు ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదు. స్వీట్ హౌస్ ల వద్ద స్వీట్ తయారు చేసేవారు చేతులకు బ్లౌజులు పెట్టుకోవడం లేదని, రెండు చేతులతో లడ్డూలను తయారు చేస్తున్నారని, తయారుచేసిన స్వీట్ పై ఈగలు వాలడం దుమ్ము పడటం, వాటిలో బ్యాక్టీరియా చేరడం జరుగుతుంది, బాగా మరిగించిన ఆయిల్ లోనే సమోసాలు, పకోడీ,మిర్చీలు, కాల్చడం, మరిగించిన నూనెను మళ్లీ తెల్లారి వాడటం జరుతుంది. ఇష్టానుసారంగా రేట్లు పెంచి అమ్ముతున్నారు. రోడ్లమీద జిలేబిలు తయారు అదే పద్ధతిలో జరుగుతుంది. నాలాల పక్కన మీద స్వీట్ హౌస్ నిర్వహణ చేయడం వల్ల అందులో ఉన్న దుర్గంధము ఈగలు దోమలు వాటి మీద చేరుతున్నాయి, బేకరీలలో నిలువ ఉంచిన పదార్థాలను కుళ్ళి పోయిన వాటిని అమ్ముతున్నారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కల్తీ నూనెను వాడుతూ ప్రజల అనారోగ్యానికి కారణం అవుతున్నారు, చికెన్,మటన్ సెంటర్లలో మిగిలిన వాటిని తక్కువ ధరకు బిర్యాని సెంటర్లకు పంపించడం వాటిని వండి ప్రజలకు పెడుతున్నారు. నగరంలోని ప్రజల ప్రాణలతో చెలగాటమాడుతున్న బిర్యాని, ఫాస్ట్ ఫుడ్, స్వీట్ హౌస్, బేకరీ లను తనిఖీలు నిర్వహించి, చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హనుమకొండ జిల్లా ఫుడ్ ఇన్స్ స్పెక్టర్ ను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

దశాబ్దాల పోరాట ఫలితమే కోచ్ ఫ్యాక్టరీ

- స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దశాబ్దాలుగా చేసిన పోరాటాల ఫలితంగానే కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు సాధ్యమవుతున్నదని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. సోమవారం హనుమకొండ బాల సముద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరి గిన సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడారు. గడిచిన నాలుగు దశాబ్దాలుగా వివిధ రూపాల్లో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఎనలేని పోరాటాలు, నిరాహార దీక్షలు, సత్యాగ్రహాలు, అఖిల పక్ష పోరాటాలు నిర్వహించిందన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలనే నినాదాన్ని ఎత్తుకున్నదే సీపీఐ అని, నాడు పార్టీ ముఖ్య నాయకులు మడత కాళిదాసు, బీఆర్.భగవాన్‌దాస్ నాయకత్వంలో ఉధృతంగా పోరాటాలు నిర్వహించి ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లి నాటి ప్రధాని పీవీ.నర్సింహారావు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని చెప్పారు. కోచ్ ఫ్యాక్టరీని పూర్తి స్థాయిలో కాజీపేటలో ఏర్పాటు చేయాలని, స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతితో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు వేల్పుల సారంగపాణి, కొట్టెపాక రవి,బత్తిని సదానందం, మాలోతు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

అకాల వర్షంతో మండలంలో అన్నదాతలు ఆగమాగం





నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంతోపాటు కౌకొండ,సర్వాపూర్, ధర్మారం, కంఠాత్మకూర్, పలు గ్రామాలలో అకాలవర్షంతో కల్లాలలో ఆరబోసిన వరిధాన్యం తడిసి ముద్ద యింది. అలాగే ఇంకా కొంత వరిపంటలు కోసే సమయానికి అకాలవర్షంతో వరి పంట నేలకొరిగింది. రైతులు వరి కోత మిషన్లు అందుబాటులో లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో అకాల వర్షంతో మళ్లీ రైతులకు నిరాశ మిగిలింది. కొంత మెట్ట భూములు ఆరి ఉండడంతో హార్వెస్టర్‌తో గంటకు రూ.2500 లు చొప్పున చెల్లించి కోతలు కోసే సమయానికి వర్షం పడడంతో మళ్లీ ఆరిన పొలం తడవడం తో చైన్‌మిషన్లతో గంటకు రూ.3500లు చెల్లించి వరి కోపించే పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే అకాలవర్షానికి కొంతమేరకు కోసిన ధాన్యంపై పరదాలుకప్పిన కొంతధాన్యం తడిసిందని తడిసిన ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని కోరారు.

ఎస్ఐ కుటుంబానికి భద్రత చెక్ పంపిణీ



నవతెలంగాణ-నయింనగర్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ లోఎస్ఐగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతిచెందిన ఎస్ఐ మొగిలి కుటుంబానికి సోమవారం పోలీస్ భద్రతపథకం కింద మంజూరైన రూ.16లక్షల చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా అందజేశారు. మరణించిన ఎస్ఐ ప్రస్తుత స్థితిగతులపై సీపీ ఆరాతీశారు.ఈ కార్యక్రమం ఏఓరామకృష్ణ, ఎస్ఐ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కేయూ కెమిస్ట్రీ విభాగ అధిపతిగా వాసుదేవరెడ్డి



నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయ కెమిస్ట్రీ విభాగ అధిపతిగా ఆచార్య ఎస్.వాసుదేవ రెడ్డిని నియమిస్తూ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీచేసారు. డాక్టర్ వాసుదేవరెడ్డి ప్రస్తుత విభాగ అధిపతి ఆచార్య టి.సవితా జ్యోత్స్న నుంచి బాధ్యతలు సోమవారం స్వీకరించారు. ఆచార్య సవితా జ్యోత్స్న పదవీకాలం పూర్తి కావటంతో ఖాళీ ఏర్పడింది. ఆచార్య వాసుదేవరెడ్డి ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగుతారు.ఈ సందర్భంగా పలువురు బోధనా,బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆయనను అభినందించారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో ఎస్సీ గురుకుల విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-శాయంపేట

హనుమకొండ జిల్లా ప్రశాంత్ నగర్‌లోని తేజస్విహైస్కూల్ నందు నవంబర్ 28 నుండి 30 వరకు నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో శాయంపేట సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల విద్యార్థులు వివిధ విభాగాల్లో బహుమతులు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రజని తెలిపారు.ఎం.చైతన్య వెస్ట్ మేనేజ్‌మెంట్ అంశంలో మొదటిబహుమతి, జి.మాళవిక రిసోర్స్ మేనేజ్ మెంట్ అంశంలో మొదటిబహుమతి, బి.శ్రీహర్ష ఫుడ్ హెల్త్ అండ్ హైజినిక్ అంశంలో మూడవబహుమతి సాధించినట్లు తెలిపారు. ఉపన్యాస పోటీలు, డ్రాయింగ్ పోటీల్లో డి.సహస్రవి మొదటిబహుమతి, బి.తిరుమల కన్సోలేషన్ బహుమతి అందుకున్నట్లు తెలిపారు.

ప్రజాపాలన ప్రజా-విజయోత్సవాలు భాగంగా శాయంపేట మండల కేంద్రంలో ఎమ్మార్సీభవనంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పి.రచన మొ దటి బహుమతి, జె.అక్షిత మూడవ బహుమతి పొందిన ట్లు తెలిపారు. గైడ్‌టీచర్లు గీత, రాధిక, కల్పన, సరిత, మౌనికలను విద్యార్థుల ను ఎంఈఓ బిక్షపతి, ప్రిన్సిపాల్ రజని తదితరులు అభినందించారు.

ఆలయ నిర్మాణానికి స్థల పరిశీలన



నవతెలంగాణ-ఐనవోలు

శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఐనవోలు ఊరగుట్టపై కొండపోచమ్మ ఆలయం నిర్మాణం చేయుటకుగుట్టపైనస్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ అర్చకులు పాతర్లపాటి నరేష్ శర్మ, నందనం భాను ప్రసాద్ శర్మ, జేఏ అద్దంకి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించిన ఏవో



నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని కాటాక్షపూర్ లో ఏర్పాటు చేసిన వరి కోనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి డి.శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. ప్రభుత్వం తెలిపిన ప్రణాళిక ప్రకారమే వరి ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రానికి ఎంత వరిధాన్యం వస్తుందో అంచనా వేసి వాటి అనుగుణంగా గోనే సంచులను అందుబాటులో ఉంచాలన్నారు. రైతుల నుండి కోనుగోలు చేస్తున్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రిజిస్టర్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. పిపిసి సెంటర్‌లో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

విధుల్లో చేరిన పోలీస్ కానిస్టేబుళ్లు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట పోలీస్‌స్టేషన్‌లో కొత్త కానిస్టేబుళ్లు సోమవారం విధుల్లో చేరారు. మహిళా ఎస్ఐ మనీషా 30రోజుల ట్రైనింగ్ కోసం రిపోర్ట్ చేయగా, ఐదుగురు కానిస్టేబుళ్లతో పాటు నలుగురు మహిళ కానిస్టేబుల్ విధుల్లో చేరారు. వీరిలో వనం శివప్రసాద్, బండారి క్రాంతి కుమార్, కొలుపుల శ్రీశైలం, కడునూరి రాజు,చిలుమల్ల నవీన్, ఆసియా బేగం, సిలివేరు లలీనా, దేవులపల్లి స్రవంతి,కీసరి అమూల్య లో విధుల్లో చేరగా ఎస్ఐ సిహెచ్.ప్రమోద్‌కుమార్, ఏఎస్ఐ కుమారస్వామి, హెడ్‌కానిస్టేబుల్ వెంకట్రాంనాయక్, లక్ష్మణ్‌లు తదితరులు అభినందించారు.

నేటి 2కే రన్‌ను విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

నేడు జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానం నుండి డా బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించనున్న 2కే రన్‌లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రజలు, యువతీ, యువకులు ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. ఈ నెల 3న 2కే రన్ నిర్వహణపై సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల్లో భాగంగా 2కే రన్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉదయం 8గంటలకు ప్రతి ఒక్కరు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ క్రీడా మైదానికి చేరుకోవాలని, అక్కడి నుండి ప్రధాన రహదారిలోని అంబేద్కర్ విగ్రహం వరకు 2కే రన్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు మంత్రి సీతక్క శుభాకాంక్షలు

నవతెలంగాణ-ములుగు



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని దివ్యాంగులకు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అంతా చేయూత నివ్వాలని పిలుపు నిచ్చారు. విభిన్న ప్రతిభావంతులు ఏ రంగంలో వున్నా వారిని ప్రోత్సహించాలని కోరారు. అంగ వైకల్యంతో కుమిలిపోవాల్సిన అవసరం లేదని, తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులను అన్ని రకాలుగా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే సాధించలేనిది ఏమీ లేదని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్ర స్థానంలో ఉందన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం అందుకుని దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు.

మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజలు వివిధ రకాల మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా 18మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను ఓపిగ్గా విని, వాటిని చట్టప్రకారం పరిష్కరించాలని సంబధిత పోలీసు అధికారులను అదేశించారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు అలసత్వం వహించవద్దని సూచించారు.



మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ బ్లాక్ ప్రధాన కార్యదర్శి బొల్లికొండ రాజయ్యగౌడ్ చిన్న కుమారుడు ఆకాష్ గతేడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా సోమవారం ఆయన ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్, నాయకులతో హాజరై ఆకాష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బండి రవీందర్‌గౌడ్, పొన్నం సాంబయ్య, కోశాధికారి కిరణ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం, ఓబీసీ నియోజకవర్గ ఇన్చార్జి ఓరంగంటి శంకర్‌గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

నవతెలంగాణ-రేగొండ

మండల ఫోటోగ్రాఫర్ల సంఘం నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దుంపిళ్లపల్లి గ్రామానికి చెందిన జంబుల రఘు, ప్రధాన కార్యదర్శిగా అర్జీతండాకు చెందిన రాజేందర్‌నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా జోరు సుదర్శన్, ఎల్లండి రాకేష్, కోశాధికారిగా బండి కమలాకర్, సహాయ కార్యదర్శిగా సింగరి కిరణ్, గౌరవ అధ్యక్షులుగా రొంటాల శంకర్, సభ్యులుగా చుక్కా ప్రశాంత్, శ్రీరాముల రాజేందర్, చుట్టాకుల సుమన్, గడ్డె శివాజీని ఎన్నుకున్నారు. నూతనంగా ఏర్పాటైన మండల కమిటీకి పలువురు ఫోటోగ్రాఫర్లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జంబుల రఘు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.



మంజూరైన పెన్షన్ ఇప్పించాలని వినతి

నవతెలంగాణ-భూపాలపల్లి

తనకు మంజూరు అయిన వితంతు పెన్షన్ ఇప్పించాలని బాధితురాలు కొత్తపల్లి పద్మ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో పద్మ జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్నా మన్నారు. 2002 సంవత్సరంలో తన భర్త కుమారస్వామి మృతి చెందినట్టు తెలిపారు. దీంతో వితంతు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నానని,అయితే ఆన్‌లైన్‌లో తన పేరు ఉన్నప్పటికీ పెన్షన్ రావడంలేదని తెలిపారు. వెంటనే కలెక్టర్ స్పందించి పూర్తి విచారణ జరిపి తనకు పెన్షన్ ఇప్పించి ఆదుకోవాలని కోరారు.



గ్రామాల్లో తాగునీటి కటకట

నిలిచిన మిషన్ భగీరథ నీరు -ఆందోళనలో ప్రజలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

గత నాలుగైదు రోజులుగా కాటారం డివిజన్‌లో మల్హర్, మహ ముత్తారం, మహా దేవపూర్, మహ ముత్తారం, పలిమేల మండలాల్లోని పలు గ్రామాల్లో తాగునీటి నీటి సరఫరా నిలిచి పోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కాటారం మండలంలోని పోతులాయి వద్ద బ్రిడ్జి నిర్మాణం చేస్తున్న క్రమంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ తొలగించారు. దీంతో నీటి సరఫరా నిలిసి పోయినట్లుగా తెలుస్తోంది. ఈ కారణం వల్ల మండలంలోని ఇప్పలపల్లి, తాడిచెర్ల గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో ప్రజలు వ్యవసాయ బోర్ బావుల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా ఇంట్రగ్రిడ్ అధికారులు స్పందించి పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.



విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లాలో ప్రజా పాలన ప్రజా విజ యోత్సవాల సందర్భంగా ఆదివారం పునరుత్పాదక ఇంధన వనరులనే అంశంపై విద్యార్థులకు భూపాలపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో వ్యాస రచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి ముద్దమల్ల రాజేందర్ హాజరై పోటీల్లో విజేతలైన వారికి బహు మతులను ప్రదానం చేశారు. వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థానంలో జీ, మేఘన టీజీటీ డబ్ల్యూ ఆర్‌జెసి గర్ల్స్ కాటారం,ద్వితీయ స్థానం కే సాహిత్య మాంటిసోరి హై స్కూల్ కాటారం, తృతీయ స్థానం ఎన్, మణిదీప్ టి జి టి డబ్ల్యూ ఆర్‌జెసి బాయ్స్ కాటారం గెలుపొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్‌రెడ్డి, హైస్కూల్లో ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీ ప్రసన్న, డిసిఈబి అసిస్టెంట్ సెక్రటరీ శనిగరపు భద్రయ్య, స్టేట్ ఆర్పి టి స్వామి, సోషల్ ఫోరం అధ్యక్షులు సతీష్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని గర్మిళ్లపల్లికి చెందిన దాసరపు సాలమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్, పార్టీ జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్ పరామర్శించి 50కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు ఆడెపు సంపత్, మండల ప్రధాన కార్యదర్శి బండి రవిందర్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం, కోశాధికారి శాస్త్రాల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ కళాశాల నిర్మాణానికి రూ.26 కోట్ల మంజూరు

మెడికల్ కళాశాల విద్యార్థులకు ఎలక్ట్రికల్ బస్సులు ఏర్పాటు

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి



నర్సింగ్ కళాశాల నిర్మాణానికి 26 కోట్ల రూపాయలు మంజూరు చేశామని, మెడికల్ కళాశాల విద్యార్థులకు ఎలక్ట్రికల్ బస్సులు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. సోమవారం వైద్య కళాశాలలలో రాష్ట్ర ముఖ్యమంత్రి హైదరాబాద్ నుండి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్‌లో 135 సర్వే నంబర్‌లో 5ఎకరాల సువిశాల స్థలంలో నర్సింగ్ కళాశాల నిర్మాణం చేపట్ట నున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సంవత్సరకాలంలో పనులు పూర్తి చేసి భవనాన్ని పూర్తిస్థాయిలో అందిస్తామని తెలిపారు. వైద్య కళాశాల భవన నిర్మాణానికి కాంట్రాక్టర్ కు రెండు కోట్ల ఇప్పించామని మిగిలిన నిధులు త్వరలోనే మంజూరు చేపించి న పనులు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన గదులు, గ్రంథకాయం ఏర్పాటు చేస్తామని తెలిపారు. 150కోట్లతో నిర్మిత అవుతున్న వైద్య కళాశాల భవనాన్ని పనులు వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు 18 నెలల్లో కళాశాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలతో అందుబాటులో తీసుకొస్తామని తెలిపారు. వైద్య శాఖలో ఖాళీలు భర్తీ చేసేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసు కుంటామని తెలి పారు.ఈ సందర్భంగా విద్యార్థులకు బెస్ట్ విషెస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ నర్సింగ్ కళాశాలలో 45 మంది అభ్యర్థులకు అడ్మిషన్లు కల్పించినట్లు తెలిపారు. మొత్తం 60 సీట్లు కేటాయించగా 45 మంది విద్యార్థులు ఇప్పటికే జాయిన్ అయ్యారని తెలిపారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, నూతనంగా కోర్సులో చేరిన నర్సింగ్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

థర్డ్ జెండర్స్‌కు ప్రత్యేక వైద్య సేవలు



థర్డ్ జెండర్స్‌కు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. సోమవారం మహిళా శిశు వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ క్లినిక్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ప్రారంభించారు. ప్రతి మంగళ వారం థర్డ్ జెండర్స్‌కు ఈ క్లినిక్‌లో ప్రత్యేక వైద్య సేవలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్ ప్రసాద్, సంక్షేమ అధికారి చిన్నయ్య, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

ఈ నెల 6,7వ తేదీల్లో ఏటూరునాగారంలో మహాసభలు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ



ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఈనెల 6, 7న నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా రెండో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు దావూద్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా తుమ్మల వెంకట్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈ మహాసభలలో జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు చర్చిస్తామని, జిల్లాలో పోడు భూముల సమస్య ఎక్కువగా ఉందని, హక్కు పత్రాలు 20శాతం కూడా రాలేదని, అనేక గ్రామాలలో పోడు సాగుదారులకు హక్కు పత్రాలు రాక ఫారెస్ట్ అధికారుల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. జిల్లాలో గోదావరి 80 కిలోమీటర్లు ప్రవహిస్తున్న ఏజెన్సీ రైతులకు ఎలాంటి సాగునీటి సౌకర్యం కల్పించకుండా వేరే జిల్లాలకు సాగునీటి సౌకర్యం కల్పిస్తున్నారని తెలిపారు. ఏజెన్సీలో అనేక గిరిజన గ్రామాలకు రహదారులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఈ మహాసభలలో పాలక పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసిన తీరును చర్చిస్తామని తెలిపారు. డిసెంబర్ 6న ఏటూరు నాగారం మండల కేంద్రంలో భారీ ప్రదర్శన సభ ఉంటుందని, ఈ సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, భద్రాచలం మాజీ ఎంపీ మీడియం బాబురావులతో పాటు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, బండారు రవికుమార్, మచ్చ వెంకటేశ్వర్లు తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చిటమట రమేష్, జాగటి చిన్న సిపిఎం మండల నాయకులు జన్ను దేవేందర్ రత్నం ప్రవీణ్, కోకిల బాలిశ్వర్ పాల్గొన్నారు.

గోవిందరావుపేట : ఈ నెల 6,7తేదీల్లో ఎటునాగారంలో నిర్వహించే సీపీఐ(ఎం) పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ పస్రా గ్రామ కమిటీ కార్యదర్శి కడారి నాగరాజు పిలుపు నిచ్చారు. సోమవారం మండలంలోని పస్రా పార్టీ కార్యాలయంలో ముమ్మడి ఉపేంద్రచారి అధ్యక్షతన పార్టీ గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో నాయకులు గొంది రాజేష్, అంబాల మురళి, త్యాగం సూర్యనారాయణ, సప్పిడి ఆదిరెడ్డి, పల్లపురాజు, బహ్మాచారి, జిట్టబోయిన రమేష్, సామ చంద్రారెడ్డి, రెడ్డి పురుషోత్తంరెడ్డి, డి రామకృష్ణ, కందుల రాజేశ్వరి, కవిత, రామోజీ సువర్ణ, సామ సమ్మక్క, కొమ్మరాజు సరళ, సులోచన పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహ రైస్ మిల్లులో సివిల్ సప్లై అధికారుల తనిఖీ

వరిధాన్యంలో అడ్డగోలుగా కటింగ్ పెడుతున్నారని రైతు ఆరోపణ

నవతెలంగాణ-చిట్యాల



రైతుల పండించిన వారిధాన్యంలో మిల్లర్లు క్వింటాకు 7కిలోలకుపైగా కటింగ్ చేస్తున్నారని రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మండలంలోని కైలాపూర్ శివారు లక్ష్మీనరసింహ రైస్‌మిల్‌లో సోమవారం సాయంత్రం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, డీఎం రాములు, తహసీల్దార్ హేమ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజుతో కలిసి లక్ష్మీ నరసింహ మిల్లును తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి విచారణ చేపట్టారు. మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి రైతులు ఇటీవల ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు మిల్లర్ల దోపిడీపై విన్నవించారు. రైస్‌మిల్లర్లు క్వింటాకు 7కిలోలు కోత విధిస్తున్నారని, బస్తా 43కిలోలు తీసుకుంటూ తూకంలో 40కిలోలే యాడ్ చేస్తున్నారని ఎమ్మెల్యేకు వివరించగా దీనిపై విచారణ చేపట్టాలని ఎమ్మెల్యే కలెక్టర్‌ను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సివిల్ సప్లై అధికారులు లక్ష్మీనరసింహ రైస్ మిల్లులో తనిఖీలు చేపట్టి విచారిస్తున్నట్టు తెలిసింది.

ఫోరెన్సిక్ నిపుణులతో మృతదేహాలకు పోస్టుమార్టం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్లలో ఏడుగురు మావోయిస్టులు మతి చెందారు. ఎస్పీ శబరీష్ మతదేహాలను పరిశీలించిన తర్వాత భారీ బందోబస్తు మధ్య ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించారు. కానీ వర్షం, భద్రత కారణాల దృష్ట్యా ఏటూరునాగారం సామాజిక ఆస్పత్రిలోని పోస్టుమార్టం గదిలో భద్రపర్చారు. ప్రత్యేక పర్యవేక్షణ అధికారి బయ్యారం (భద్రాద్రి కొత్తగూడెం) డీఎస్పీ రవీందర్‌రెడ్డి నేతత్వంలో కాకతీయ మెడికల్ కళాశాలలోని ఫోరెన్సిక్ నిపుణుల బృందం సోమవారం ఏటూరునాగారం ఆస్పత్రికి చేరుకున్నారు. ముందుగా సామాజిక ఆస్పత్రి సూపరింటెండెంట్ సురేష్‌కుమార్, డీఎస్పీ రవీందం రెడ్డితో వైద్య నిపుణులతో చర్చించారు. ఎన్‌కౌంటర్ జరిగిన తీరును ఆరా తీశారు. ఆ తర్వాత కాకతీయ మెడికల్ కళాశాల ప్రొఫెసర్, హెచ్‌ఓడీ లక్ష్మణ్ రావు, ప్రొఫెసర్ ఖాజామొహినొద్దీన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సురేందర్, నవీన్, పీజీ వైద్యులు నవీన్, మాధురి, మౌనిక, జీతేందర్, ప్రియాంక, ఫరేక, లావణ్య తరుణ్, ప్రశాంత్‌లతోకూడిన బందం ఏడు మత దేహాలకు పోస్టుమార్టం నిర్వహించే ప్రక్రియ చేపట్టింది. మధ్యాహ్నం 12.47 నిమిషాలకు ప్రారంభించిన పోస్టుమార్టం సాయంత్రం ఆరు గంటల వరకు కొనసాగింది. పోస్టుమార్టం చేసేందుకు వచ్చిన వైద్యులతో మీడియా మాట్లాడే ప్రయత్నం చేసినప్పటికీ పోలీ సులు అనుమతించ లేదు. అంతేకాకుండా పోస్టుమార్టం గది వద్దకు కూడా మీడియాకు అనుమతి ఇవ్వకుండా కట్టుదిట్టం చేశారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి మంగళవారం మృత దేహాలను బంధువులకు అప్పగించేయత్నంలో పోలీసులు ఆలోచిస్తున్నట్లు తెలిసింది.

ములుగును ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చడానికి కృషి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు

నవతెలంగాణ-ములుగు



జిల్లాను హెచ్ఐవీ ఎయిడ్స్ రహిత, జిల్లాగా మార్చడానికి కృషి చేస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు అన్నారు. ప్రపంచ హెచ్ఐవి ఎయిడ్స్ డే ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ గోపాల్‌రావు సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ ములుగు జిల్లా ప్రధాన ఆసుపత్రి నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ మీటింగ్ హాల్ వరకు నిర్వహించారు. వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్‌కుమార్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ రణధీర్, వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది, రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ వైద్యులు, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సిబ్బంది, టీబీ కంట్రోల్ సిబ్బంది, జూనియర్ కాలేజ్ అధ్యాపకులు ములుగు, కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మీటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎంహెచ్ఓ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ గురించి ఎంత ఎక్కువగా చర్చిస్తే, ప్రజలలో అంత అవగాహన పెరుగుతుందని తెలిపారు. గ్రామాలలో పల్లె సుద్దులు, జానపద గీతాలు ద్వారా కళాజాత బందంతో అవగాహన కల్పిస్తున్నామని, సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో ఇంటెన్సిఫైడ్ డోర్ టు డోర్ మరియు పబ్లిక్ ప్రాంతాలలో కరపత్రాలు పోస్టర్లతో ఐఇసి క్యాంపెయిన్ నిర్వహించి అవగాహన కల్పించామని తెలిపారు.టీబి సోకిన వారందరికీ హెచ్ఐవి పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ములుగు జిల్లా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్లాల్ మాట్లాడుతూ, వైద్య సేవలు చేసేటప్పుడు నివారణ చర్యల జాగ్రత్తలు తీసుకోవాలని, అపరిచితులతో సంభోగం చేయరాదని, గ్రామాలలో విస్తతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సిబ్బందిని కోరారు. కార్యక్రమం అనంతరం జూనియర్ కాలేజ్ విద్యార్థులకు పై వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించినట్టు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి మెమెంటో, సర్టిఫికెట్ అందజేశారు.ఈ కార్య క్రమంలో డెమో ఇంచార్జ్ సంపత్ డిపి ఏమో సాంబయ్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ దుర్గారావు పూర్ణ సంపద రావు నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషనర్ జ్యోతి జూనియర్ కాలేజ్ ఎన్సిసి కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

పాఠశాలలు, హాస్టళ్లలో 'విశేశ్వర్‌రావు' సందర్శన

నవతెలంగాణ-ములుగు

జిల్లాలోని పాఠశాలలు, హాస్టల్స్‌ను తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు విశ్వేశ్వరరావు సోమవారం సందర్శించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. ములుగు జిల్లాకు విచ్చేసిన తెలంగాణ విద్యా కమిషన్ స భ్యులు ప్రొఫెసర్ పిఎల్. విశ్వేశ్వం రావుకు కలెక్టరేట్‌లో పూల మొక్కను అందచేసి స్వా గతం పలికారు. ఈ సందర్భంగా విద్యా కమిషన్ సభ్యులు విశ్వేశ్వర రావు పాఠశాలలు, హాస్ట లను సందర్శించారు. అనంతరం గమనించిన విషయాలు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. కలెక్టర్ ములుగు జిల్లాలో గురుకులాలు, హాస్టల్లో నిర్వహిస్తున్న జాగ్రత్తలు, ప్రత్యేక తనిఖీలను, సందర్శన తీరును, స్పెషల్ ఆఫీసర్లను నియమించిన వివరాలను ఆయనకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని, ఐటీడీఏ డిడి పోచం, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రవీందం పాల్గొన్నారు.



గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని

కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కలెక్టర్‌కు గౌడ జేఏసీ గౌడ ఐక్యవేదిక ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గీత కార్మికుల సమస్యలపై పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి గౌడ జేఏసీ అధ్యక్షులు ముంజల బిక్షపతిగౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు ముస్లింపెల్లి మొండయ్య గౌడ్, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గుండె బోయిన బిక్షపతిగౌడ్, అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణగౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోసగాని యాదగిరిగౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గతంలో సొసైటీలు రద్దయిన వాటిని వెంటనే పునరుద్ధరించాలని, ములుగు జిల్లా కేంద్రంలో కూడా కమ్యూనిటీ భవనం నిర్మించాలని, ఎకరం భూమి కేటాయించాలని, జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్వాపూర్ సొసైటీ అధ్యక్షులు గౌడ జేఏసీ ములుగు జిల్లా నాయకులు గుండెబోయిన సంతోష్ గౌడ్ గౌడ జేఏసీ సీనియర్ నాయకులు బుర్ర జనార్దన్ గౌడ్ జేఏసీ నాయకులు కత్తి మొగిలి గౌడ్ గౌడ జేఏసీ కక్కర్ల సాంబయ్య గౌడ్ ములుగు జిల్లా నాయకులు పంజాల తిరుపతి గౌడ్ గడ్డమీది భాస్కర్ గౌడ్ మోడం శంకర్ గౌడ్ గౌడ యూత్ ములుగు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలోని యాజమాన్య పాఠశాలలలో క్రీడలు

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రజా విజయో త్సవాలలో భాగంగా సోమవారం ములుగు జిల్లాలోని యాజమాన్య పాఠశాలలలో క్రీడలు నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులకు విద్యారంగంలో సాధించిన అభ్యు న్నతి, మార్పును విద్యార్థులకు తెలియజేసి, మానసిక ఉల్లాసానికి శారీరక ధృడత్వానికి క్రీడలు ఎంతగా ఉపయోగ పడతాయని తెలిపారు. విద్యార్థులకు క్రీడలు నిర్వహించారు.



కొనుగోలు కేంద్రంలో యువకుడికి విద్యుత్‌షాక్

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

ఏటూరు నాగారం మండలంలోని గోగుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో సోమవారం తాటిపల్లి రజిని కుమార్ అనే యువకుడు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ధాన్యాన్ని తూర్పాలపట్టే మిషన్‌ను జరుపుతున్న క్రమంలో రాజకుమార్ ఒకసారిగా విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. హుటాహుటిన అతన్ని తన బంధువులు సామాజిక ఆసుపత్రికి తరలించగా వైద్యులు మెరుగైన వైద్యం అందించారు. సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న తూర్పాల పట్టే మిషన్లు చెడిపోయినప్పటికీ సంఘం బాధ్యులు పట్టించుకోకపోవడం వల్లనే విద్యుత్‌షాక్ తగిలిందని గ్రామస్తులు ఆరోపించారు. ఇప్పటికైనా పాత మిషన్లు తొలగించి కొత్త మిషన్లను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



మాజీ జెడ్పీటీసీకి పొదెం వీరయ్య పరామర్శ

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మాజీ జెడ్పిటిసి రామసహాయం శ్రీనివాస్‌రెడ్డి గుండెపోటుతో రెండు రోజుల క్రితం శనివారం వరంగల్ ములుగు రోడ్డులోని అజార హాస్పిటల్‌లో వైద్యం పొందు తున్న విషయం విధితమే. సోమవారం రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య సోమ వారం అజరా హాస్పటల్‌కు వెళ్లి శ్రీనివాస్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులతో మాట్లాడారు. శ్రీనివాస్‌రెడ్డి ఆరోగ్యం తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొదెం కృష్ణ ప్రసాద్, అర్రెం కృష్ణ, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఇందారపు లాలయ్య తదితరులు ఉన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోని కాటాపూర్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్, తాడ్వాయి (పిఏసిఎస్) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలకే విక్రయించాలన్నారు. "ఏ" వన్ గ్రేడ్ వరి ధాన్యానికి కింటాకు రూ. 2,320, సీ గ్రేడ్ ధాన్యానికి రూ.2300 మద్దతు ధర నిర్ణయించినట్లు తెలిపారు. రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాహకులు (కల్లం ఇంచార్జ్) మేడిశెట్టి ఆనందం, మాజీ సర్పంచ్‌లు పులి నర్సయ్యగౌడ్, మంకిడి నరసింహస్వామి, యూత్ అధ్యక్షులు కోడి సతీష్, పులి చిన నరసయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ దానక నర్సింగరావు. ముత్తినేని లక్ష్మయ్య, పులి రవి గౌడ్, మరి నరేష్, తోట సత్యం, కూర రాజు రైతులు తదితరులు పాల్గొన్నారు. మొక్క దుర్గయ్య, నునావత్ శ్రీను, రైతులు ఎనగంటి లక్ష్మయ్య, సంజీవరెడ్డి, ఊకే భూపతి, నరేందర్, బండి నాగేశ్వరావు, కుక్కల బిక్షపతి, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలకు అధిక ప్రాధాన్యత : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజావాణిలో వివిధ సమస్యలతో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, జనగామ ఆర్డీఓ గోపీరాం, వెంకన్నలతో కలిసి జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలుతీసుకోవాలనిఅధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి అర్జీల పరిష్కారం లో వేగంపెంచి, త్వరితగతపూర్తిచేయాలనిసూచించారు. అలాగే ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలన్నారు. ఈ ప్రజావాణిలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్డిఓ వసంత, డిఎఓ రామారావునాయక్, డిపిఓ స్వరూప, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సింగపురం ఇందిరను కలిసిన తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ సింగపురం ఇందిరను సోమవారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులపై క్లుప్తంగా చర్చించినట్లు సమాచారం. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గంలో అన్ని గ్రామాల్లో విజయబావుటా ఎగురవేసేందుకు కార్యకర్తలు, శ్రేణులు సన్నద్ధం కావాలని ఇందిర పిలుపునిచ్చారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



చిల్పూర్ మండలం ఫతేపూర్ గ్రామంలో భీమగోని కొమురయ్య(57) అనారోగ్యంతో మరణించగా, నిరుపేద కుటుంబం కావడంతో సోమవారం గ్రామస్తులు విరాళాలు సేకరించి దహన సంస్కారాలకోసం ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో బాపునాయక్, సంతోష్, గుగులోతు సంతోష్, మోహన్, వెంకన్న, శ్రీనివాస్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

బీమాను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

స్టేట్ బ్యాంక్ ఆఫ్ఇండియా ఖాతాదారులు బ్యాంకు అందిస్తున్న ఇన్సూరెన్సును సద్విని యోగం చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ రాజేష్ సోమవారం తెలిపారు. మెగా ఇన్సూరెన్స్ డేను పురస్కరించుకొని ఖాతాదారులు సంవత్సరానికి ?1000 ప్రీమియం చెల్లించినట్లయితే, ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే నామినీకి 20 లక్షల బీమా వర్తిస్తుందని అన్నారు. బ్యాంకు ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజేష్ కోరారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని నాగయ్యపల్లెలో గుండాల భయన్న ఇటీవల మృతిచెంద గా సోమవారం డీబీఎఫ్ జిల్లా అధ్యక్షు లు మాదాసి సురేష్ ఆధ్వర్యంలో ప్ర ముఖ న్యాయవాది, అసైన్డ్‌భూమి సమి తి (ఏబీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ మతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబసభ్యులకు రూ.4 వేల ఆర్థిక సహాయం అందించి ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాదాసి శ్రీనివాస్, మాదాసి సాంబ య్య, గుండాల మోహన్, మాదాసి సారంగం, గుండాల మల్లస్వామి, మా దాసి సిద్ధార్థ, మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండలంలోని సూరారం గ్రామంలో నిరుపేద పద్మశాలీ కుటుంబానికి చెందిన దాసరి కనకమ్మ ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని అఖిల భారత పద్మశాలీ సంఘం ప్రతినిధులు సోమవారంసందర్శించి పరామర్శించి ఆర్థిక చేయూతనందించారు. సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూ.5వేల నగదు అందించి ఇంటికి విద్యుత్, నల్లా ఏర్పాటుకు హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, నాయకులు పులికంటి రాజేందర్, ఉపాధ్యక్షులు సత్కారి సంతోష్, గైనీ సత్యనారాయణ, దేవసాని సదానందం, వేముల సమ్మయ్య, దాసరి నాగభూషణం, దాసరి రాజయ్య, శ్రీనివాసు, బిట్ల రవి, వేముల శివ, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

తాపీమేస్త్రీల సంఘం అధ్యక్షుడుగా రవి

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రంలోని విగ్నేశ్వర భవన నిర్మాణం తా పీమేస్త్రిల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆత్మకూరు మండలతాపీ మేస్త్రీల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా మంద రవి, ప్రధాన కార్యదర్శి గోల్కొండ వెంకన్న, ఉపా ధ్యక్షులుగా బింగిరవి, పొదిలా సదయ్య, సంయుక్త కార్యదర్శి సంగేరాజు, కోశాధి కారి మంద ప్రేమ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రవి మాట్లాడారు 50 ఏళ్ల దాటిన మేస్త్రీలకు రూ.2వేలు పెన్షన్ అందచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలను మేస్త్రీలను ఆదుకొని ఆర్థిక వెసులుబాటుకు సహాయం చేయాలని కోరారు.


ప్రశ్నించే శక్తులను అణిచివేస్తున్న కాంగ్రెస్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామా రావు పిలుపు మేరకు సోమవారం గురుకుల బాట చేపట్టిన బీఆర్ఎస్వీ విద్యార్థులను అరెస్ట్ చేసి సుబేదారి పోలీస్ స్టేషన్‌కు తరలించగా మాజీ చీఫ్‌విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లాఅధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ విద్యార్థులతో ఫోన్‌లో మాట్లాడించారు. అనంతరం ఏసీపీతో మాట్లాడి, విద్యార్థులను పోలీస్ స్టేషన్ నుంచి విడిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకు లా ల్లో గత ఏడాది కాలంలో పదుల సంఖ్యలో విద్యార్థులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌విద్యార్థులకు నాణ్యమైన చదువును అందించేందుకు గురుకులాలను ఏర్పాటు చేశారని, కానీ నేడుగురుకులాల్లో ఆహా రం నాణ్యత లోపిస్తోందన్నారు. కనీస వసతులు కరువై విద్యార్థులు ఇబ్బంది పడు తున్నారని తెలిపారు. విద్యార్థుల పక్షాన బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ పోరాడుతుంటే అరెస్టులు చేయడం అక్రమమన్నారు. గురుకులాల్లో వెంటనే సౌకర్యాలు మెరుగు పర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా అరెస్టయిన వారిని బీఆర్ఎస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కా ర్పొరేటర్ కుసుమ లక్ష్మీ నారాయణ, నాయకులు జానకీ రాములు పరామ ర్శించారు. అరెస్టైన వారిలో విద్యార్థి నాయకులు బైరపాక ప్రశాంత్, మధుకర్, టో ని, పావణి, రాజేష్, దీప్తి, నగేష్ తదితరులు ఉన్నారు.

చేపల వేటకు వెళ్లి విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన పెగడ అనిల్ 30 తన స్నేహితులతో కలిసి గ్రామ శివా రులో ఉన్న వాగులో చేపల వేటకు వెళ్లి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. వివరాల్లోకి వెళితే పేగడ రాజలింగం చిన్న కుమారుడు పెగడ అనిల్ సోమవారం తన స్నేహితులతో కలిసి సరదాగా గ్రామ శివారులో ఉన్న వాగులో చేపల వేటకు వెళ్లి చేపలకు విద్యుత్ షాక్ పెడుతుండగా ప్రమాదవశాత్తు అనిల్ విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడ మతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం పరకాల సివిల్ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : తహసిల్దార్

నవతెలంగాణ-పాలకుర్తి



విద్యార్థిని, విద్యార్థులు క్రీడలతో పాటు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తహసిల్దార్ పి.శ్రీనివాస్ సూచించారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రగతి విద్యాలయం, సిద్ధార్థ విద్యాలయం, కార్మెల్ కాన్వెంట్ స్కూల్, సుధా టెక్నో స్కూల్, మహర్షి విద్య మందిర్ ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన క్రీడల్లో భాగంగా తహసిల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ పోతు గంటి నర్సయ్యలు విద్యార్థులతో క్రీడల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్నందున ప్రజా పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు ప్రజా విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్‌లు వీరమనేని వెంకటేశ్వరరావు, జక్కుల రవీందర్, లిజ్ బెత్, రాపాక విజయ్, నరేందర్‌రెడ్డి, పీఈటిలు దేవేందర్, శ్రీనివాస్, రాణ, వేణు, హమీద్, రవి, హరి లతోపాటు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎమ్మార్సీలు పాల్గొన్నారు.

పాలకుర్తి అభివృద్ధికి నిధులు కేటాయించాలి

- పెండింగ్ పనులపై దృష్టిసారించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జీ ఝాన్సీరెడ్డి





నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు అధిక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలు సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధితోపాటు, పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని సోమవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జి ఝాన్సీరెడ్డిలు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేయగా ఆయన వారిని ఆప్యాయంగా పలకరించారు. ఎమ్మెల్యేగా యశస్వినిరెడ్డి ఐలమ్మ పోరాటస్ఫూర్తితో విజయం సాధించిందని, యశస్విని రెడ్డికి తోడు ఝాన్సీరెడ్డి నిలవడం స్ఫూర్తిదాయకమని సీఎం కొనియాడారు. యంగ్‌లీడర్‌గా యువతకు ఆదర్శంగా నిలవాలని ఐలమ్మ పోరాటస్ఫూర్తితో ముందుకు సాగాలని సీఎం సూచించారని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం లో పెండింగ్లో ఉన్న పనులను సకాలంలో పూర్తి చేయడంతో పాటు, రూ.2లక్షల పైబడి ఉన్న రైతులకు రుణమాఫీ వెంటనే చేయాలని, పాలకుర్తి, చెన్నూర్ రిజర్వాయర్లను పూర్తిచేసి రైతులకు సకాలంలో రెండు పంటలకు సాగునీరు అందించాలని, కాలువల మరమ్మతులు చేపట్టాలని, పాలకుర్తి, తొర్రూర్, కొడకండ్ల మార్కెట్ల అభివృద్ధికి నిధులు కేటాయించాలని. గ్రామీణ ప్రాంతాలకు రోడ్లను నిర్మించడంతోపాటు పెండింగ్‌లో ఉన్న రోడ్లను పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని కోరామని తెలిపారు. స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి త్వరలో నిధులు కేటాయించి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడంతో సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు.

వర్చువల్ విధానంలో నర్సింగ్ కళాశాల, మైత్రి క్లినిక్‌ల ప్రారంభం





నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తికానున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ సిటీ ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఇతర ఎంపీలు, ఎంఎల్ఏలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 16 కొత్త నర్సింగ్ కళాశాలలను, 32 మైత్రిట్రాన్స్‌క్లినిక్‌లను వర్చువల్ విధానంలో బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని చంపక్ హిల్స్ పరిధిలో గల వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకి రూ.26 కోట్లతో నర్సింగ్ కళాశాల మంజూరైందని పేర్కొన్నారు. తాత్కాలికంగా ధర్మకంచలోని ఎస్సీవసతి గృహంలోని మొదటి అంతస్తులో తరగతులను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మూడు దఫాలుగా జరిగిన ప్రవేశాల ప్రక్రియలో మొత్తం 59 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారన్నారు. అలాగే ఈ కార్యక్రమం ద్వారా జిల్లాకు మూడు అంబులెన్స్ లను కేటాయించినట్లు తెలిపారు.

నర్సింగ్ కాలేజ్ వర్చువల్‌గా ప్రారంభం అయిన శుభ సందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ కేక్‌ని కట్ చేసారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి డీఎంహెచ్ఓ రవీందర్ గౌడ్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధా, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ గోపాల్‌రావు, ఇతర వైద్యారోగ్య శాఖ అధికారులు, వైద్య, నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలలను విజయవంతం చేయండి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ

ఈనెల 27, 28 తేదీల్లో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వ హించే సీపీఐ(ఎం) జిల్లామహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా మహాసభలకు సంబంధించిన ఆహ్వాన సంఘం కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం కనకారెడ్డి మాట్లాడుతూ మహాసభల సందర్భంగా డిసెంబర్ 27న స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభనుపార్టీ శ్రేణులు జిల్లా ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. గత మూడేళ్లగా జిల్లాలో నిర్వహించిన భూ పోరాటాలు, డబుల్ బెడ్‌రూమ్‌ల సమస్యలు, రైతన్న గిట్టుబాటు ధరలు, ఉపాధి కూలీల పరిధిలో కూలిపెంచాలని, నిత్యవసర ధరలు తగ్గించాలని, పెన్షన్స్, రే షన్ కార్డ్స్, ఇళ్లస్థలాలు, అసంఘటిత రంగ కార్మికుల సమస్య పరిష్కరించాలని, వృత్తిదారులను ఆదుకోవాలని, మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని, వివిధ రూపాల్లో అనేక పోరాటాలు నిర్వహించామన్నారు. అలాగే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, విద్యారంగంలో సమస్యలు పరిష్కరించాలని, దళితులు గిరిజనుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి జిల్లాలో ప్రజల పక్షాన నిలబడడం జరిగిందన్నారు. ముఖ్యంగా దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేసి జనగామను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయాలని ఉద్యమాలు నిర్వహించామని తెలిపారు. వీటితోపాటు స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. డిసెంబర్ 27,28 తేదీల్లో జరిగే మహాసభల్లో జనగామ జిల్లా సమగ్రంగా అభివృద్ధి చేయాలని, దాని కోసం భవిష్యత్తు పోరాటాల రూపకల్పన చేయటం కోసం ఈ మహాసభలు జరుగుతున్నాయి అని తెలిపారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, అహల్య, సింగారపు రమేష్, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు పుత్కనూరి ఉపేందర్, వెంకటమల్లయ్య, అజ్మీర సురేష్‌నాయక్, సౌందర్య, ఓద్యనాయక్ పాల్గొన్నారు.



మహాసభల విజయవంతానికి ఇంటింటా ప్రచారం

స్టేషన్‌ఘన్‌పూర్ : ఈనెల 27,28తేదీల్లో జరిగే సీపీఐ(ఎం) జనగామ జిల్లా 3వ మహాసభలు జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఇప్పగూడెం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మహాసభల విజయవంతం చేయాలని గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ దేశంలో, రాష్ట్రంలో సీపీఐ(ఎం)పార్టీ అనేక ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ప్రజల పక్షాన, ప్రజాసమస్యలపై అనునిత్యం నిలబడి సమరశీల పోరాటం చేసే ఏకైక పార్టీ సీపీఐ(ఎం). ప్రజలు ఆదరించాలని కోరారు. మహాసభలకు ప్రజలు సహకరించాలన్నారు. ఈమహాసభలలో పార్టీ గత మూడేళ్లుగా నిర్వహించిన ప్రజా పోరాటాలను సమీక్షించుకొని, భవిష్యత్తు పోరాటాల కర్తవ్యాలను ఈ మహాసభలో రూపొందించుకొని, ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు.

ఈ ప్రాంతంలో సీపీఐ(ఎం) పార్టీ బలంగా ఉందన్నారు. అనేక ప్రజా పోరాటాలు చేసి విజయం సాధించిన ఘనత సీపీఐ(ఎం) కమ్యూనిస్టు పార్టీకి ఉందన్నారు. కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి మరింతకృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంఏర్పడి 11నెలలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీల అమలులో విఫలమైందన్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీలు పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులుఎదుర్కొం టున్నారని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ హామీలు అమలు చేయక పోతే ప్రజా యుత పోరాటాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్ర మంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య, మండల కార్యదర్శి మునిగెల రమేష్, గ్రామ కార్యదర్శి కోడెపాక యాకయ్య, పార్టీ మండల, గ్రామ కమిటీ సభ్యులు కుర్రఉప్పలయ్య, కత్తుల రాజు, తోడంగల ఐలయ్య, మంద మహేందర్, వంగపండ్ల సోమయ్య, పోలాసు కిష్టయ్య, చట్ల రాజు, దైద కుమార్, రాంరెడ్డి, దాసరి కొమురయ్య, రామగోని సతీష్, లింగనబోయిన రాజు, లింగనబోయిన శ్రీకాంత్, నీరటి సంపత్, దైద రాములమ్మ, బుర్ర దామోదర్ రెడ్డి, మంద మొగిలి, కుంభం రాజు, తదితరులు పాల్గొన్నారు.

పెంబర్తిలో ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని పెంబర్తికి చెందిన సూర గంగాధర్ ఇల్లు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటనలో ఇంట్లో డబ్బులతో సహా ఇంటి సామాగ్రి పూర్తిగా కాలిబూడిదయింది. సంఘటనను తెలుసుకున్న హసన్‌పర్తి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఫాజిల్, ఎస్ఐ మిన్నలపురం సిద్దయ్య, పంచాయతీ కార్యదర్శి హేమలత, కారోబార్ చాతల్ల సదానందం ఘటన స్థలాన్ని సందర్శించి సంఘటనకు దారి తీసిన వివరాలను అడిగి తెలుసుకొని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగువిధంగా ఆదుకుంటామని తెలియజేశారు.



కాగా ఘటన స్థలాన్ని సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు చాతల్ల వేణుగోపాల్, కాంగ్రెస్ నాయకులు జోరిక పూల,బిజెపి నాయకులు కుమార స్వామి బాధిత కుటుంబాన్ని ఓదార్చి, వారిని ఆదు కోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

అధికసాంద్రత విధానంతో పత్తిసాగు లాభసాటి

ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్ కుమార్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

అధిక సాంద్రత విధానంలో పత్తి సాగు చేస్తే దిగుబడి పెరిగి లాభసాటిగా ఉంటుందని ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా.బి.అనిల్ కుమార్ అన్నారు. ప్రొ. జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం, యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో చిల్పూర్ మండలం వెంకటాద్రి పేట గ్రామంలో సోమవారం అధిక సాంద్రత విధానంలో సాగు చేసిన పత్తి సాగులో క్షేత్ర పరిశీలన చేసి, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా.బి.అనిల్ కుమార్ తో పాటుగా, ఇతరశాస్త్రవేత్తలు మాట్లాడుతూ పత్తిపంటలో అధిక సాంద్రతపద్ధతి సాగుతో అధికశాతం మేర దిగుబడి పెరుగుతుందన్నారు. పత్తి సాగులో మెలకువలు, యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. పత్తి సాగు చేసే రైతులకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకంగా రూ. 5వేలు రైతుల ఖాతాలో జమ చేస్తుందని పేర్కొన్నారు. అధికసాంద్రత పద్ధతిలో ఎకరాకు 12-1 4క్వింటాళ్ల దిగుబడి పత్తి వస్తుందని అన్నారు. పంటమార్పిడితో కూడా రైతులకు మేలు చేస్తుందని అన్నారు. ఈపద్ధతిలో ఒకేసారి ప్రత్తి ఏరడం వల్ల గులాబి రంగు కాయ తొలిచే పురుగు వల్ల నష్టం ఉండదన్నారు.

అధికసాంద్రత ప్రత్తిపంట కోత తరువాత ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని తద్వారా పంట మార్పిడి చేయడమే కాకుండా, అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని వివరించారు. ప్రత్తిలో వాడాల్సిన ఎరువులకు సంబంధించిన అంశాలను వివరించారు. అధిక సాంద్రత ప్రత్తి సాగు విధానం మరియు ప్రాజెక్టు వివరాలను రైతులకు తెలియజేస్తూ జిల్లా వ్యాప్తంగా సాగు విస్తరించాలన్నారు.

శాస్త్రవేత్త కె.మమత, శాస్త్రవేత్త మధుశేఖర్ ప్రత్తి సాగులో అనుసరించాల్సిన అంశాలను వివరించారు. వ్యవసాయ అధికారి నజీరుద్దీన్ అధిక సాంద్రత ప్రత్తి పంట కోత తరువాత ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని తద్వారా పంటమార్పిడి చేయడమే కాకుండా, అదనపుఆదాయాన్ని పొందవచ్చన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి బూర్ల నర్సింహులు, క్రిస్టల్ సీడ్ కంపెనీ సంపత్ కుమార్, బేయర్ కంపెని లక్ష్మినారాయణ, సమైక్య భారతి రైతు ఉత్పత్తిదారుల సంఘం శ్రీకాంత్, వినోద్ కుమార్, రైతులను ఉద్దేశించి మాట్లాడారు. తదుపరి అధిక సాంద్రత ప్రత్తి పంటను సందర్శించి పంటను పరిశీలించారు. ఈకార్యక్రమంలో యంగ్ ప్రొఫెషనల్స్ వేణు, రూపా, విజయ కాంత్, సమైక్య భారతి రైతు ఉత్పత్తిదారుల సంఘం గ్రామ ప్రతినిధులు, అభ్యు దయ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

యాదవులు రాజకీయాల్లో ముందుండాలి

యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు సిద్దిరాజ్ యాదవ్



నవతెలంగాణ-పాలకుర్తి

యాదవులంతా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా విద్యాపరంగా అన్నిరంగాల్లో రాణించి ముందుండాలని అఖిల భారత యాదవ మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు బనుక సిద్దిరాజ్ యాదవ్ పిలుపునిచ్చారు, సోమవారం మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్‌హాల్‌లో యాదవుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిద్ది రాజ్ యాదవ్ హాజరై మాట్లాడుతూ యాదవులకు చాలా గొప్పచరిత్ర ఉందని, యాదవులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు, గ్రామాల్లో అందరూ సంఘటితమై రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధికంగా ప్రజా ప్రతినిధులుగా యాదవులు ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. గొర్రెల, మేకల పెంపకం దారుల కోసం ప్రభుత్వం భూములలో ఉన్న కొమ్ములు కొట్టుకునేందుకు జీవో 559, 1016అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో యాదవసంఘం నాయకులు చిలువేరు కష్ణమూర్తి, పాండు కృష్ణ, బెల్లి దేవేందర్, బైకాని ఐలేష్ సలేంద్ర శ్రీనివాస్, సంగి వెంకన్న, సూడిద వీ రన్న, సలేంద్ర వెంకటయ్య, సలేంద్ర సోమన్న, బెల్లి యుగేందర్, కత్తుల యాకయ్య, చిలువేరు వీరయ్య, శీల లింగయ్య, చిలువేరు సంపత్, జక్కుల రాజు, ఐలయ్య కత్తుల రామచందర్, కత్తుల సోమన్న, చిన్నాల సందీప్, కత్తుల నరేష్, జక్కుల రాజు, నాలి శ్రీనివాస్, కుమారస్వామి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-దామెర



దామెర మండ లంలోని ఒగ్లాపూర్ గ్రామానికి చెందిన రెడ్డి సంఘం సీనియర్ నాయకుడు మన్నెం రాంరెడ్డి గురువారం రాత్రి మరణించగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిసంక్షేమసంఘం నాయకులు పలకలసాంబశివరెడ్డి, ఏదుల్ల విజేందర్‌రెడ్డి, మన్నెం వెంకట్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, అనంతరెడ్డి,రాజిరెడ్డి, పలకల సుధాకర్ రెడ్డి, కాంతాల కిరణ్‌రెడ్డి, పలకల విజయేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుడికి గాయాలు

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని నరసింగాపురంకు చెందిన కల్లుగీత కార్మికుడు తాటి చెట్టుపై నుండి పడిన ముత్యం యాకయ్యగౌడ్‌కు రెండు చేతులు విరగడంతో తీవ్రగాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే ముత్యం యాకయ్య కులవృత్తిని నమ్ముకొని తాటికల్లు గీసేందుకై తాటి చెట్టు ఎక్కగా ఈదురగాలి రావడంతో చెట్టుపై నుండి పడడంతో రెండులు చేతులు విరిగి తీవ్ర గాయాలు అయ్యాయి. గీత కార్మికున్ని ప్రభుత్వం ఆదుకోవాలని సంఘం డిమాండ్ చేసింది.

గ్రామపంచాయతీ కార్మికుడి మృతి

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని ముంబై గ్రామపంచాయతీలో సఫాయి కార్మికుల పనిచేస్తున్న దౌపాటి కొండయ్య అనారోగ్యంతో అకాల మృతి చెందగా సోమవారం గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకన్న, దేవరుప్పుల మండల అధ్యక్షుడు బసవ రామచందర్, కొడకండ్ల మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లుతోపాటు వివిధ గ్రామ పంచాయతీలకు చెందిన కార్మికులు పాల్గొని ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ కొండయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ
మనగౌ తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
మంగళవారం డిసెంబర్ 03, 2024 www.navatelangana.com

నేటి ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రగతి సేవా సమితి నెల్లికుదురు మండల కో-ఆర్డినేటర్ చెడుపాక వెంకన్న

నవతెలంగాణ-నెల్లికుదురు



ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో రుద్రమదేవి లయన్స్ క్లబ్ వారి సహకారంతో నిర్వహించబోయే ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ని మండల ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ప్రగతి సేవా సమితి నెల్లికుదురు మండల కో-ఆర్డినేటర్ చెడిపాక వెంకన్న తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రగతి సేవాసమితి ఆధ్వర్యంలో రుద్రమదేవి లయన్స్ క్లబ్ వారి సహకారంతో నేడు(మంగళవారం) ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత, మెగా హెల్త్ క్యాంపు నెల్లికుదురు, గ్రామపంచాయితీ ,దగ్గర, నిర్వహించడం జరుగుతుందని, ఈసీజీ, ఐ, కాళ్ళు నడుము కీళ్ల నొప్పులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించబడతాయని ఉచిత పరీక్షలు నిర్వహించడానికి హన్మకొండ హజార, శరత్ హాస్పిటల్స్ నుండి వైద్యులు వస్తున్నారని, కావున ఈ అవకాశాన్ని నెల్లికుదురు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



బకాయి డబ్బులు చెల్లించాకే ఆశాలతో లెప్రసీ సర్వేలు చేయించాలి

4న కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఆశా వర్కర్లకు గత సర్వేల బకాయి డబ్బులు చెల్లించాకే నేటి లెప్రసీ సర్వేలు చేయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఎంహెచ్‌వో ఆఫీసులో సూపరింటెండెంట్ వలీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ.9,900లు పారితోషికాలు చెల్లించి, ఇందులోనే అన్ని అదనపు పనులు చేయించుకోవాలని చూస్తున్నదని విమర్శించారు. రెండు సంవత్సరాలుగా లెప్రసీ సర్వేలు, పల్స్ పోలియో చేయించి నేటికీ డబ్బులు ఇవ్వలేదని తెలిపారు. రాష్ట్ర అధికారులు డబ్బులు పంపామని చెపుతున్నారని జిల్లా అధికారులు మాత్రం డబ్బులు రాలేదని చెప్పుతూ రెండు సంవత్సరాలుగా డబ్బులు చెల్లించకపోవడం వలన ఆశాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రభుత్వం లెప్రసీ సర్వే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, బకాయిలు చెల్లించి సర్వేలు చేయించాలని లేని యెడల 4వ తేదీన జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ అనుబంధ ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి వడ్లకొండ ఉపేంద్ర, నిర్మల, సవిత, స్వరూప, కవిత, సుల్తానా, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షులుగా మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కే.యాకూబ్‌లు ఎన్నిక

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్‌లో జరిగిన యూటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా 2024-26 సంవత్సరాలకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎ.మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కే.యాకూబ్‌లు ఎన్నిక య్యారు, ఉపాధ్యక్షులుగా ఎస్.స్వప్న, నామ వెంకటేశ్వర్లు, కోశాధికారి కె.నాగ మల్లయ్య, కార్యదర్శులుగా డి.రమేష్, జి.భద్రునాయక్, జి.వివేక్, పి.మంజుల, ఇ.నరసింహారావు, డి.హుస్సేన్, ఎన్.జనార్ధన చారి, ఎం.మంజుల, ఇ.రమేష్, బి.హరి, ఆడిట్ కమిటీ కన్వీనర్ జి.సంజీవలు ఎన్నికయ్యారు. ఎన్నికల అధి .కారిగా రాష్ట్ర కార్యదర్శి కె.సోమశేఖర్, ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి లు వ్యవహరించారు. ఈసం దర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ సంఘ నిబంధనలకు కట్టుబడి, అంకితభావంతో పనిచేస్తూ, సంఘభివృద్ధికి, విద్యారంగా, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తమ వంతు కృషి చేస్తామన్నారు.

అజ్మీరా వనితకు బెస్ట్ సర్వీస్ అవార్డు ప్రధానం..

నవతెలంగాణ-బయ్యారం:



మండల ప్రాథమిక హెల్త్ సెంటర్ లోని బాలాజీ పేట సబ్ సెంటర్ లో గత 15 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న అజ్మీర వనిత సోమవారం జిల్లా బెస్ట్ సర్వీస్ అవార్డును అందుకున్నారు. మదర్ థెరిస్సా లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని, సేవా కార్యక్రమాలు చేస్తున్న, వారి విధులను నిర్వహిస్తున్న క్రమంలో వారి సేవలను గుర్తించి మహబూబాబాద్ జిల్లా వైద్యాధికారి చేతుల మీదుగా జిల్లా బెస్ట్ సర్వీస్ అవార్డును అందుకున్నారు.

రాష్ట్రస్థాయి ఇన్ స్పైర్‌కు జశ్వంత్ ఎంపిక..



నవతెలంగాణ-కురవి /సీరోల్

నవంబర్ 1వ తేదీన జరిగిన జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ పోటీలలో సీరోలు మండలం కొత్తూరు-(సి) జడ్పీహెచ్ఎస్ పదోతరగతి విద్యార్థి కొత్త జశ్వంత్ తయారు చేసిన "గ్రాస్ స్మాషర్ బిట్వీన్ కాటన్ ప్లాంట్స్"అనే ప్రాజెక్టు చేసినందుకుగాను రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఇది పత్తి, మిర్చి చేలల్లో గడ్డి పెరిగినప్పుడు మందు స్ప్రే చేయడానికి ఇద్దరు మనుషులు అవసరం ఉంటుంది. దీంతో సాళ్లలో ప్రధాన మొక్కలు విరగకుండా అవి చనిపోకుండా ఉండేందుకు ఈ యంత్రం పనిచేస్తుంది. దీనితో ఒక వ్యక్తి ఒక గంటలో ఒక ఎకరం తోటకు స్ప్రే చేయవచ్చు. దాంతో డబ్బులు, సమయం ఆదా అవుతుంది. అంతేకాకుండా చిన్న సర్దుబాటుతో తోటకు పైమందు కూడా పిచికారీ చేయవచ్చు. ఈసందర్భంగా మహబూబాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ నవీన్ వత్సల్ టోప్పో చేతులమీదుగా ప్రశంసాపత్రం, మెమెంటోను విద్యార్థి జశ్వంత్ స్వీకరించారు. పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఇస్లావత్ లచ్చిరాం నాయక్, కొత్తూరు పాఠశాల నందు విద్యార్థి జశ్వంత్‌ను అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కర్నావత్ వీరన్న, రాజ్యలక్ష్మి విద్యాసాగర్, ముంతాజ్ బేగం, భిక్షం, రేముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్ల ఎదుట టీఆర్ఎస్ ధర్నా

సందర్శనకు వెళ్ళిన నాయకులను అడ్డుకున్న అధికారులు, పోలీసులు

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్రంలో ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్‌లలో వరుస సంఘటనలు సంభవించి 48 మంది విద్యార్థినివిద్యార్థులు వివిధ కారణాలవల్ల చనిపోవడం, ఆత్మహత్య చేసుకోవడం జరుగుతున్న సంఘటనల నేపథ్యంలో సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పలు హాస్టళ్లను టిఆర్ఎస్ నాయకులు సందర్శించడానికి వెళ్లారు. అధికారులు పోలీసులు వారిని లోనికి రానీయకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా తొర్రూరు మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిన్న అంజయ్యలు మాట్లాడుతూ డివిజన్ కేంద్రంలో నడుస్తున్న మైనార్టీ, కస్తూరిబా సాంఘిక సంక్షేమ తదితర గురుకుల పాఠశాల, కళాశాలాల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్‌తో అనేక మంది విద్యార్థిని విద్యార్థులు మరణించడం, అందులో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, పిల్లల ఆత్మహత్యలు, వేధింపులు తదితర అంశాల గురించి తెలుసుకోవడానికి వెళ్ళిన బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులను ఆయా కళాశాలల యాజమాన్యం లోపలికి అనుమతించకుండా, వాస్తవ పరిస్థితులను తెలుసుకోకుండా గేట్లకు తాళం వేసుకొని నిరంకుశంగా ప్రవర్తించారని వారు ఆరోపించారు. రేవంత్ రెడ్డి సర్కార్ నిరంకుశత్వం, మిమ్మల్ని లోపలికి అనుమతించకపోవడం గల కారణాలు, పిల్లలకు జరుగుతున్న అన్యాయం, వారు జీవిస్తున్న అభద్రతాభావం, అరకొర సౌకర్యాలు, భోజనాలు తదితర అంశాలు బయటికి వస్తాయనే ఉద్దేశంతో ప్రభుత్వం అడ్డుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, మాజీ మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు ఎస్‌కే.అంకుస్, కో-ఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ కల్వకొలను జనార్దన్ రాజు, బీఆర్ఎస్ నాయకులు ధరావత్ జై సింగ్, 13వ వార్డ్ కౌన్సిలర్ గుగులోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



సీహెచ్‌సీ ఆస్పత్రిలో వైద్యులు సిబ్బందిని తక్షణమే నియమించాలి

ప్రజాపాలనలో రోగులకు అందని ప్రభుత్వ వైద్యం: సీపీఐ(ఎం)

సీపీఐ(ఎం) అధ్వర్యంలో.. ఆస్పత్రి ఎదుట అందోళన, వినతి

నవతెలంగాణ-గార్ల:





మండక కేంద్రంలోని సీహెచ్‌సీ ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బందిని పూర్తి స్థాయిలో లేక రోగులకు పూర్తి స్థాయిలో ప్రభుత్వ వైద్యం అందడం లేదని తక్షణమే వైద్యులు, సిబ్బందిని నియమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలువాల సత్యవతిలు డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో వైద్యులు ,సిబ్బందిని నియమించాలని, ఆస్పత్రిలో సమస్య లను పరిష్కరించాలని సీపీఐ(ఎం) అధ్వర్యంలో సోమవారం ఆస్పత్రి ఎదుట రోగులతో కలిసి అందోళన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రూ.ఐదు కోట్ల వ్యయంతో నిర్మించిన ఈఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది కోసం గత మూడు సంవత్సరాల నుండి సీపీఐ(ఎం) అధ్వర్యంలో అనేక పోరాటాలు, అందోళన లు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే లు, మంత్రులను సహ అడ్డుకొని అనేక సార్లు అందోళనలు చేయగా వైద్యులు, సిబ్బందిని నియమించారని చెప్పారు కాని వైద్యులు, సిబ్బంది డిప్యూటేషన్‌పై వెళ్లడంతో ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది లేక ఏజెన్సీ మండలంలో ప్రజలకు ప్రభుత్వ వైద్యం దూరం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పక్క వైద్యులు, సిబ్బంది లేకపోవడం, మరోపక్క సూదులు, మందులు సరిపడా లేకపోవడంతో ఆస్పత్రికి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రయివేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సిన దుస్థితి దాపురించిందని అందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజాపాలన పేరిట విజయోత్సవాలు జరుపుకుంటున్నారని, ప్రజాపాలనలో ప్రభుత్వ వైద్యం ప్రజలకు దూరం అవుతుందని వాపోయారు. తక్షణమే ఆస్పత్రిలో లో పూర్తి స్థాయి వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు చేసి, అన్ని రకాల మందులు, సూదులను అందుబాటులో ఉంచాలని, వైద్యులు, సిబ్బంది స్థానికంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వైద్య అధికారి హన్మంతరావుకు వినతి పత్రం అందించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా, మండల నాయకులు భూక్య హరి నాయక్, కందునూరి ఈశ్వర్‌లింగం, అంబటి వీరాస్వామి, వి.వెంకటేశ్వర్లు, భాగం లోకేశ్వరావు, సీహెచ్.మౌనిక, కె.మహేశ్వర్‌రావు, వెంకటరెడ్డి, సంగు నాగరాజు, కె.సుజాత, బి.లక్ష్మీ, ఎస్.ఉమావతి, టి.నాగమణి, ఎస్.విజయ, ఎ.మంగమ్మ, కార్యకర్తలు, రోగులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో.. పేదలకు అందని ఇందిరమ్మ ఇండ్లు..!



నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఇందిరమ్మ రాజ్యమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఇంకా ఇందిరమ్మ గృహాలు ప్రారంభం కాలేదని సీపీఐ(ఎం) మహబూబాద్ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్ విమర్శించారు. మహబూబాబాద్ పట్టణంలోని పలు కాలనీలలో సోమవారం శాఖ సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రధానంగా ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పి రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం కావస్తున్నా పేదలకు ఇస్తామన్న ఇందిరమ్మ ఇళ్ల ఊసే ఎత్తట్లేదన్నారు. చాలామంది పేద ప్రజలు రాష్ట్రంలో ఇల్లు లేక వానలో వరదకు, గాలికి గలగల అంటూ కుటుంబ సభ్యులు, చిన్నపిల్లలు అవస్థలు పడుతున్న పరిస్థితి. రాష్ట్రప్రభుత్వం గమనించాల్సిన అవసరం ఉంధన్నారు. అలాగే రైతులు పండిస్తున్న పంటలను రైతులకు ఇబ్బంది కలిగించకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెంచి మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. రైతులకు సంవత్సరానికి రెండుసార్లు ఇచ్చే రైతుబంధు ఊసే ప్రభుత్వ మరిచిపోయిందని, వెంటనే రైతుబంధు అమలు చేయాలన్నారు. అలాగే జీరో కరెంట్ బిల్లు పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. మానుకోట పట్టణ కేంద్రంలో సుమారు 6వేల నిరుపేద కుటుంబాలు ఇండ్లు లేక ఇబ్బంది పడుతున్న వారి కుటుంబాలను గుర్తించి ఇంటిస్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ భూమిలో ఇల్లు కట్టుకుని నివసిస్తున్న నిరు పేద ప్రజల ఇళ్లకు ఇంటి పట్టాలు, ఇంటి నెంబర్లు కరెంటు వసతులను ఏర్పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 2 టౌన్ కార్యదర్శి అల్లి శ్రీనివాస్ రెడ్డి, శాఖ కార్యదర్శిలు కాలనీవాసులు పాల్గొన్నారు.

నాసిరకం బియ్యాన్ని వెనక్కి తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామర కిరణ్

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో.. హాస్టళ్ల సందర్శన

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లాలో సివిల్ సప్లై డిపార్టుమెంట్ అధికారులు సంక్షేమ హాస్టళ్లకు పంపిణీ చేసిన నాసిరకం బియ్యాన్ని వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామర కిరణ్ డిమాండ్ చేశారు సోమవారం ఎస్ఎఫ్ఐ మహబూబాద్ జిల్లా కమిటీ సమావేశానికి హాజరైన అనంతరం ఎస్ఎఫ్ఐ నాయకులు మహబూబాబాద్ పట్టణంలోని ఎస్టీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లలో వచ్చే బియ్యం నాసిరకంగా ఉండడం వల్ల అన్నం ముద్దగా అవుతుందని, . విద్యార్థులు ఇలాంటి అన్నం తినడం వల్ల అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉందని తెలియజేశారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి పంపిన బియ్యాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాద్ జిల్లా కన్వీనర్ పట్ల మధు. కో-కన్వీనర్ సూర్య ప్రకాష్, జిల్లా నాయకులు రాజేష్, వీరేందర్, మహేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో.. లీకేజీలు ఇంకెంతకాలం..?



రహదారిపై ఉన్న బురద మడుగుతో ప్రమాదాలు..!

నవతెలంగాణ -మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డులలో మంచినీరు సరఫరా గాక ప్రజలు ఇబ్బంది పడుతుండగా మరికొన్ని కేంద్రాలలో మంచినీటి పైపులకు లీకేజీలతో వీధులన్ని బురదమయంగా మారుతున్నాయి. ఈనేపథ్యంలో మరిపెడ పట్టణ కేంద్రంలోని అంగడి రోడ్డులో స్థానిక ఆడిటోరియం ఎదురుగా పైపులైన్‌కు బొక్కా పడి ఆ ప్రాంతమంతా బురద మయంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే అంగడి రోడ్డులో బురద మయమవడంతో వాహనాలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పలువురు కూరగాయల వ్యాపారస్తులు అంటున్నారు. అంతేగాక ఇదే రోడ్డులో ఇంకొంచెం ముందుకు పోతే హౌసింగ్ బోర్డు లో మరొక దగ్గర లీకేజ్ ఉంది. సీతారాంపురం , మరిపెడ, మరికొన్ని శివారు ప్రాంతాలలో అక్కడక్కడ చిన్నచిన్న లీకేజీలు నిత్యం కనిపిస్తున్నా మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోనట్లు కనిపిస్తుందని పలువురు పట్టణవాసులు తెలిపారు. మున్సిపాలిటీ సిబ్బందితో నిత్యం సందర్శించే మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్లు అధికారులకు బహిరంగంగా లీకేజీలు కనిపిస్తున్నా పట్టించుకోకపోవడం నిర్లక్ష్యానికి దారి తీస్తుందని పలువురు పట్టణవాసులు వారి పని పట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

సమస్యలను పరిష్కరించాలి..

సీపీఐ(ఎం)పట్టణ కార్యదర్శి దొంతు సోమన్న



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సి పాలిటీ పరిధిలో పలు వార్డులలో పేరు కుపోయిన సమస్యలపై అధికారులు స్పందించి పలు సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దొంతు సోమన్న అధికారులను కోరారు. సోమవారం ఆయన 'నవతెలంగాణ'తో మాట్లా డుతూ మున్సిపాలిటీ పరిధిలోని మైనార్టీకాలనీ సమస్యలు వర్ణాతీతంగా ఉన్నాయని, మున్సిపాలిటీ కేంద్రంలో మైనార్టీ కాలనీలోని స్థానిక సమస్యలపై సర్వే సీపీఐ(ఎం) నిర్వహించామన్నారు. సీతా రాంపురం, బొత్తలతండా, మాకులతండా, దేశ్య తండా, ఆర్లగడ్డ తండా, బక్క రూపుల తండా, తదితర ప్రాంతాలలో పారిశుధ్య పనులు తిష్ట వేసినట్లు తెలిపారు. గత పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు ఏర్పాటు చేయలేదన్నారు. మున్సిపాలిటీ లో సీసీ రోడ్లు పట్టించుకున్న పాపాన పోలేదని ఇప్పటికైనా మున్సిపాలిటీ కేంద్రంలో కొన్ని వార్డులలో రాయి చిప్స్ పోసి కొన్ని వార్డులలో మట్టి పోసి మైనార్టీ కాలనీని గాలికి వదిలేసి పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. మునిసిపాలిటీ అధికారులు స్పందించి వెంటనే మైనార్టీ కాలనీలో సీసీరోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని సోమన్న డిమాండ్ చేశారు. స్పందించకపోతే దశలవారీగా సీపీఐ (ఎం)ఆందోళన పోరాటాల ద్వారా మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సోమన్న హెచ్చరించారు.

మాదృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తాం..

మున్సిపల్ కమిషనర్ కె.నరేష్‌రెడ్డి



మున్సిపాలిటీ పరిధిలో ఏ సమస్య ఉన్నా మా దష్టికి వచ్చిన దానిని పరిష్కరిస్తున్నామని ఒకటి రెండు ఏమైనా ఉంటే చెప్పలేమని మరిపెడ మున్సిపల్ కమిషనర్ కె.నరేష్ రెడ్డి తెలిపారు. మున్సిపాలిటీలో లీకేజీల అంశంపై కమిషనర్ దృష్టికి 'నవతెలంగాణ' తీసుకెళ్లగా ఆయన ఆ విధంగా స్పందించారు. వార్డ్ ఆఫీసర్లు అన్ని ప్రాంతాలలో పర్యటిస్తున్నారని ఒకవేళ వాళ్లు గుర్తించలేని పనులు ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కమిషనర్ పట్టణ ప్రజలను కోరారు. ఏసమస్య ఉన్నా సామరస్యంగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. లీకేజీలను వెంటనే పూడ్చేస్తామని హామీ ఇచ్చారు.

రాష్ట్రస్థాయి వ్యాస రచన పోటీలకు విద్యార్థిని అఫ్రా

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:


ప్రజాపాలన వారోత్సవాల్లో మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించినటువంటి వ్యాసరచన పోటీల్లో జిల్లాస్థాయిలో 9వ తరగతి విద్యార్థిని మహమ్మద్ అఫ్రా మొదటి స్థానంలో నిలిచింది. సోమవారం కే సముద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశం మీద జిల్లా స్థాయిలో నిర్వహించినటువంటి పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి మహబూబాబాద్ జిల్లా డీఈఓ రవీందర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజు విద్యార్థిని అఫ్రా, గైడ్ టీచర్‌ని అభినందిస్తూ ఈనెల 3న హైదరాబాద్‌లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో విద్యార్థిని పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని అఫ్రాను అభినందించారు.



అంకిత భావంతో పని చేయాలి

ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్

నవతెలంగాణ-మహబూబాబాద్



విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు సేవలం దించాలని ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ అన్నారు. శిక్షణ పూర్తి చేసుకొని కొత్తగా విధుల్లో చేరనున్న కానిస్టేబుళ్లకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ దిశానిర్దేశం చేశారు సోమవారం. మహబూబాబాద్ జిల్లా నుండి 96 సివిల్, 46 ఏఆర్ కలిపి మొత్తం 142 మంది సెలెక్ట్ అయి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని మహబూబాబాద్ జిల్లాలో విధులు నిర్వహించడానికి రావడం జరిగింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పని చేయడం అనేది ప్రజలకు అత్యంత చేరువగా ఉంటూ సేవ చేసే గొప్ప అవకాశమన్నారు. పోలీసుశాఖ మిగిలిన ఇతర ప్రభుత్వ ఉద్యోగాలతో పోలిస్తే ఎంతో భిన్నమైనదని, ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, మానసికంగా, శారీరకంగా ధృఢంగా ఉండాలని సూచించారు. నూతన కానిస్టేబుళ్లకు ఉన్నతాధికారుల నుండి సంపూర్ణ సహాయ సహకారాలు అందుతాయని, వారి సూచనలకు ఆదేశాలకు అనుగుణంగా క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ శ్రీనివాస్, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ చంద్రమౌళి, డీసీఆర్‌బీ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ, ఆర్ఐలు అనిల్, సోములు, నాగేశ్వర్‌రావు, ఆర్ఎస్సై శేఖర్‌లు పాల్గొన్నారు.

బ్రిడ్జికి ఇరువైపులా రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి..

వ్యకాస నేత బాణాల రాజన్న

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆకేరు బ్రిడ్జి రోడ్డు పరిశీలన

నవతెలంగాణ-మరిపెడ



పురుషోత్తమయగూడెం ఆకేర్ బ్రిడ్జి వద్ద ఇటీవల కాలంలో వరద భీభత్సానికి ధంసమైన రోడ్డుకు మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాణాల రాజయ్య ప్రభుత్వ అధికారులను కోరారు. సోమవారం మండలంలోని పురుషోత్తమయగూడెం ఆకేరు బ్రిడ్జి రోడ్డు ప్రాంతాన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పరిశీలించారు. ఇటీవల వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుందని నాయకులు అన్నారు. ఇరువైపులా రోడ్డు ధ్వంసమై మూడు నెలలు అవుతున్నా కూడా ప్రభుత్వం రోడ్డు నిర్మించకపోవడం ప్రజల్ని అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని, అదేవిధంగా ఈబ్రిడ్జి దగ్గర తరచూ టూవీలర్ ఆక్సిడెంట్లు, ఫోర్ వీలర్ యాక్సిడెంట్లు కూడా తరచుగా అవుతున్నాయన్నారు. బ్రిడ్జి దగ్గర వెళ్లే వెహికల్స్ కూడా ఒక క్రమ పద్ధతిలో వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తక్షణమే, బ్రిడ్జికి రోడ్డుకు ఇరువైపులా పాడైనటువంటి, రోడ్డును తక్షణమే పనులు ప్రారంభించాలన్నారు. బాటసారులకు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కందాల రమేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, బోడపట్ల రాజశేఖర్, వీరయ్య ఉమేష్‌లు తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో.. నవీన్‌కు ప్రథమ బహుమతి

నవతెలంగాణ-మరిపెడ



ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమ వారం జిల్లా స్థాయిలో పునరు ద్ధరింపదగిన ఇంధన వనరులు అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో జెడ్పీఎస్ఎస్ వీరారం పాఠశాలకు చెందిన నవీన్‌కు జిల్లా స్థాయిలో తెలుగు మీడియంలో ప్రథమ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ నిర్మల తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి నవీన్‌ను, గైడ్ టీచర్ రవిని ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థి ఇంకా ఉన్నత స్థాయిలో ఉండాలని అభిలాషించారు.

బకాయి డబ్బులు చెల్లించాకే సర్వే నిర్వహించాలి

వైద్యాధికారులకు ఆశాల వినతి..






నవతెలంగాణ-గూడూరు

ట్రేనింగ్, పల్స్ పోలియో డబ్బులను ఇప్పించాలని కోరుతూ మండలంలోని అయోధ్యపురం, తీగల వేణి , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యులు యమునా, రాంబాబులకు ఆశ వర్కర్లు సోమవారం వినతిపత్రం అందజేశారు. గత 18 సంవత్సరాలుగా చాలిచాలనీ వేతనాలతో ఆశావర్కర్లుగా విధులు నిర్వహిస్తున్నామని, 2023 సంవత్సరంలో హెచ్‌బీసీ, హెచ్ బీవైసీ ట్రైనింగ్‌లకు సంబంధించిన, పల్స్ పోలియో సంబంధించిన డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు, బకాయి డబ్బులు చెల్లించిన తర్వాతనే సర్వే నిర్వహించాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా సబ్ సెంటర్లలో విధులు నిర్వహించే ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కూలీలకు రూ.12 వేలు భృతి అమలు చేయాలి

కలెక్టర్‌కు వినతిపత్రం



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 60 లక్షల మంది వ్యవసాయ కూలీలకురూ.12 వేల వేతన భృతి అమలు చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఎఐపీకేఎంఎస్)రాష్ట్ర ఉపాధ్యక్షులు ముంజంపల్లి వీరన్న డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం జిల్లా కేంద్రం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయ కూలీలను గుర్తించి వారికి జీవన భృతి కింద సంవత్సరానికి రూ.12,600 చెల్లిస్తానని ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలన్నారు. వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టం చేసి వారిని కార్మికులుగా గుర్తించి భవన నిర్మాణ కార్మికుల మాదిరిగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బడపల్లి వెంకటేశ్వర్లు, ఉమ్మ గాని సత్యం ఆవుల కట్టయ్య వెంకన్న పైండ్ల యాకయ్య, పల్లెల పాపారావులు పాల్గొన్నారు.

కోటగుళ్లలో భూపాలపల్లి ఐబీ ఈఈ పూజలు

నవతెలంగాణ-గణపురం



కాకతీయుల కళాక్షేత్రం శ్రీభవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో భూపాలపల్లి ఐబీ ఈఈ బసవ ప్రసాద్ గౌడ్ సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భూపాలపల్లి డీఈఈగా పని చేస్తున్న ఆయన ఈఈగా అడిషనల్ ఫుల్ చార్జ్ తీసుకున్న సందర్భంగా ఆలయాన్ని సందర్శించి స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదారంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఆరు గ్యారంటీలపై కళాయాత్ర

నవతెలంగాణ-ములుగు



తెలంగాణ సాంస్కృతిక సారధి ఎండీ రహీముద్దీన్ కళా బృందం సోమవారం వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి, నందిపాడు, లింగాపూర్, గ్రామాలలో ఆరు గ్యారంటీల పథకాలను వివరిస్తూ కళాయాత్ర నిర్వహించారు. ఒక్కొక్క పథకాన్ని వివరిస్తూ ఆటపాటలతో చైతన్యం కల్పించారు. ప్రజలు మూఢనమ్మకాలను నమ్మొద్దని పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని పాటల ద్వారా వివరించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రహీముద్దీన్, మార్త రవి, రాగుల శంకర్ రేలా విజయ్,బొడ కిషన్, అమ్మ పాట తిరుపతి ,గోల్కొండ నరేష్, శ్రీలత, శోభ, పాల్గొన్నారు.

ముమ్మరంగా పోలీసు తనిఖీలు

నవతెలంగాణ-టేకుమట్ల



సోమవారం నుండి జరగనున్న మావోయిస్టు పార్టీ పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఏ) వారోత్సవాలకు దండ కారణ్యం వేదిక కావడంతో అప్రమత్తమైన పోలీసులు టేకుమట్ల మండల కేంద్రంలో సరిహద్దులకు దారి తీసే మార్గాల్లో ఎస్సై ప్రసాద్ తమ సిబ్బందితో కలిసి సోమవారం వాహనాల తనిఖీ చేశారు. వ్యక్తుల వివరాలు తెలుసుకుంటూ వారి వెంట ఉన్న వస్తువులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ నివాస ప్రాంతంలో వరైనా కొత్త వ్యక్తులు కనపడితే వెంటనే సమాచారం అందించాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద సెల్‌టవర్ల వద్ద పోలీసులు అప్రమత్తమయ్యారు. కల్వర్టులు సమస్యాత్మక రహదారుల వద్ద గస్తీని నిర్వహించారు

మల్హర్‌రావు : మండలంలోని కొయ్యూర్ ప్రధాన రహదారిపై ఎస్ఐ వడ్లకొండ నరేశ్ ఆధ్వర్యంలో సోమవారం పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాటారం,మంథని వైపు వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానిత వ్యక్తులు తారసపడితే వారి వద్ద నుంచి పూర్తిస్థాయి సమాచారాన్ని సేకరించి పంపిస్తున్నారు. చల్పాక అడవుల్లో ఎన్‌కౌంటర్ నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు ముమ్మరంగా తనిఖీ నిర్వహిస్తున్నారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి : ఎస్సై

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగకుండా ఉంటే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ బి ఆశోక్ హెచ్చరించారు. సోమవారం మండ లంలోని రౌడీ షీటర్లకు స్థానిక పోలీస్ స్టేషన్లో కౌన్సి లింగ్ నిర్వహించారు. అనం తరం ఆయన మాట్లాడారు. రౌడీ షీటర్ అంటూ ప్రజలను బెది రింపులకు గురి చేసిన, అక్రమ వసుళ్లకు పాల్పడిన అల్లర్లు, అల జడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. చెడు నడత కలిగిన రౌడీ షీటర్లపై పోలీసు నిఘా ఉంటుందన్నారు. నాయకుల, అధికారుల పేర్లు చెప్పి బెదిరిపులకు గాని, డబ్బు వసూళ్లకీ గాని పాల్పడి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఎవరినైనా బెదిరింపులకు గురి చేస్తే వారు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయాలన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం

ఎన్‌హెచ్‌ఆర్‌సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తామని ఎన్‌హెచ్‌ఆర్సీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య అన్నారు. సోమవారం కాటారం, మల్హర్, మహాముత్తారం మండలాల్లో సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మూడు మండలాల అధ్యక్షులను నియమించారు. వంగాల శ్రీనివాసచారి, మంత్రి సునీల్, వేల్పుల మహేందర్ నియామక పత్రాలు అందజేశారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమకున్న బాధ్యతలను, హక్కులను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రశ్నించడం అనేది సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఆయన కోరారు. భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ బలమైన లీగల్ ప్రొసీజర్, ప్రోటోకాల్ సిస్టంతో పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. నవ సమాజ నిర్మాణంలో తమ సంస్థ చేస్తున్న కార్యచరణలో విద్యావంతులు, మేధావులు, ప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

మానసిక దివ్యాంగులకు అండగా నిలవాలి

హెచ్‌ఎంఆర్ డీఎస్ నిర్వాహకురాలు కంకల రజిత

నవతెలంగాణ-భూపాలపల్లి

మానసిక దివ్యాంగులకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని హెచ్ఎంఆర్‌డిఎస్ నిర్వాహకురాలు కంకనాల రజిత తెలిపారు. నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవా న్ని పురస్కరించుకొని సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ...మానసిక దివ్యాంగులకు శిక్షణ ఇవ్వడం అంటే ఆశామాషి వ్యవహారం కాదని వారి మనస్తత్వం తెలుసుకొని వారిలో ఒకరిగా కలిసిపోతే తప్ప అలాంటి చిన్నారులను అర్థం చేసుకోలేమన్నారు. సాధారణ టీచర్ల మాదిరిగా వారికి పాఠాలు బోధించడం అంత సులువు కాదన్నారు. వీరికి ప్రేమతో మాత్రమే బోధించాలని, ఇలాంటి పిల్లలను చూచి చెల్లించిన తను మానసిక దివ్యాంగులకు ఒక సంస్థను పెట్టాలన్న ఆలోచన వచ్చిందన్నారు.తన భర్త కంకల రాజయ్య సహకారంతో 2004 హెలెన్ మేయర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీగా మానసిక దివ్యాంగుల శిక్షణ సంస్థ ఏర్పాటు చేసి ఇప్పటికి కొన్ని వందల మందికి సేవ చేస్తున్నట్లు తెలిపారు. కొంతమంది పిల్లలు అసలు బ్రతుకుతారో లేదో తెలియదు అనుకున్న వారి చిన్నారులను అక్కున చేర్చుకొని వారికి కొత్త జీవితాన్ని అందిస్తున్నామ్మన్నారు. ఇలాంటి మానసిక దివ్యాంగులకు ప్రభుత్వంతో పాటు, పాలకులు, అధికారులు ప్రతి ఒక్కరు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.



భద్రాద్రి తలంబ్రాల కోసం వేసిన వరి పంట కోత

నవతెలంగాణ-గణపురం



మండలంలోని చెల్పూర్ గ్రామంలో భద్రాద్రి రామయ్య కళ్యాణ తలంబ్రాల కోసం వేసిన వరి పంటను సోమవారం భక్తి శ్రద్ధలతో కోత కోశారు. ప్రతి ఏటా భద్రాచలంలో కనుల పండుగగా జరిగే సీతారాముల కళ్యాణంలో వినియోగించే కోటి గోటి తలంబ్రాల కొరకు పూర్తి సేంద్రియ విధానంలో శ్రీరామదాసు భక్త మండలి శ్రీ రామదాసు తిరుపతమ్మ- తిరుపతి వారి సొంత క్షేత్రంలో భక్తిశ్రద్ధలతో పండించిన వరి పంట కోతదశకు రావడంతో శ్రీరామదాసు భక్త మండలి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో భక్తులతో కోయించారు. ఈ ధాన్యాన్ని భద్రాచలం పంపించి వేదమూర్తులైన బ్రాహ్మణులచే పూజలు జరిపించి గోటితో ఒలవడానికి పంపించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సింగిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, హనుమంతరావు, తిరుమలేష్, తిరుపతిరావు, శ్రీపతి శ్రీనివాస్, దుగ్గిశెట్టి పున్నంచందర్, అంకిరెడ్డి రవి, వెంకన్న, గోపి, కొమ్మిడి రజిత, తోకల భారత, బోళ్ల రమాదేవి, కొత్త పద్మ బుద్దె సరస్వతి పాల్గొన్నారు.

నూతన వీవోఏ పేరును నమోదు చేయాలి

సంఘ ప్రియ వీవో సంఘం అధ్యక్ష కార్యదర్శులు

నవతెలంగాణ-భూపాలపల్లి

నూతన వీవోఏ పేరును ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని గణపురం మండలం కరకపల్లి సంఘ ప్రియ వివో అధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి ఏ అనూష, కోశాధికారి లత కోరారు. సోమ వారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో వారు విలేకరులతో మాట్లాడుతూ 4నెలల క్రితం ఏపీఎం, డీపీఎం, పలు సంఘాల సమక్షంలో పాత వీవోఏ జయమ్మను తొలగిస్తూ, కొత్త వీవోఏగా మూల సౌమ్యను ఎన్నుకున్నారు. ఇదిలా ఉంటే పాత వీవోఏ దగ్గర ఉన్న సంఘానికి సంబంధించిన బుక్కులు, లెక్కలు అప్పగించడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొత్త వీవోఏ పేరును ఆన్‌లైన్‌లో నమోదు చేసి తమ బుక్కులు లెక్కలు అప్పగించేలా చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్

రూ.26కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-మొగుళ్లపల్లి



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తరువాత దశల వారిగా అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండలంలోని రంగాపురం ముల్కలపల్లి, పర్లపల్లి, పెద్ద కోమటిపల్లి, కొరికిషాల, ఆకినపల్లి, మొట్లపల్లి, మెట్టుపల్లి, పిడిసిల్ల, మేదరమెట్ల గ్రామాల్లో 26కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలో ఇటీవల నిర్మించిన పెద్దమ్మతల్లి దేవాలయం, నూతన గ్రామ పంచాయతీ భవన కార్యాలయం,ఆర్ ఎంపి, పిఎంపి వెల్ఫేర్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సభకు మహిళలు పెద్ద ఎత్తున హాజరై బోనాలతో, కోలాటాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించాలనే ఉద్దేశంతో పని చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన పలువురి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.

తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే చర్యలు

ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో తరుగు పేరుతో ఎక్కువ తూకం వేసి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ పలువురు రైతులు ఎక్కువ తూకం వేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఎమ్మెల్యే జిల్లా అడిషనల్ కలెక్టర్, డీఎం సివిల్ సప్లై, డీసీఎస్ఓ లకు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కో బస్తాకు 40.650 కేజీలు మాత్రమే తూకం వేయాలని, 42, 43 కేజీలు తూకం వేసి రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లుల యజమానులపై చర్యలు తీసుకుని, అట్టి మిల్లులని సీజ్ చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లోనే రశీదులు ఇవ్వాలని, ధాన్యం మిల్లులకు తరలించిన వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాలు కొనుగోలు చేసిన ధాన్యం రశీదుల ప్రకారం డబ్బులు చెల్లించాలని తరుగు పేరుతో మిల్లర్లు కోత విధిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సునీత, ఎంపిడిఓ హుస్సేన్,పిఏసీఎస్ చైర్మన్ నరసింగరావు జిల్లా నాయకులు కటంగూరి రాంనరసింహా రెడ్డి,అప్పం కిషన్, సాంబమూర్తి, పొలునేని లింగారావు, తక్కళ్ళపల్లి రాజు, మార్కెట్ వైస్ చైర్మన్ రఫీ, టౌన్ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి రాము,నాయకులు రవి, సుదర్శన్ గౌడ్,శివారెడ్డి, జయపాల్‌రెడ్డి, బక్కిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, ఎఈ, డిఈ, రైతులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీవనశైలిలో తృణ ధాన్యాల వినియోగం కీలకం

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



తృణ ధాన్యాలతో కూడిన ఆహారం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, మారుతున్న జీవనశైలిలో తృణ ధాన్యాల వినియోగం కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ వివరించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో గణపురం మండలం చెల్పూర్ మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన తణ ధాన్యాల కౌంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాల్లో తృణ ధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఐడిఓసి కార్యాలయంలో అన్ని వేళల్లో కౌంటర్ అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయాలని సూచించారు. మిల్లెట్స్ (తృణ ధాన్యాలు) ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని వాటి వినియోగాన్ని ప్రజల్లో పెంపొందించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఐడిఓసిలో నిర్వహిస్తున్న ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్ ద్వారా మిల్లెట్స్‌తో ఆహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాహుల్‌శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తు ఇవ్వడానికి మూడు చక్రాల సైకిల్‌పై వచ్చిన దివ్యాంగుడిని పింఛను వస్తుందా, ఎంత వస్తుందని ఆప్యాయంగా పలకరించారు. పింఛన్ వస్తుందని ఉపాధి కొరకు బిసి కార్పొరేషన్ ద్వారా రుణ సహాయం అందించాలని కోరగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని బిసి సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, ఆర్డీఓ మంగిలాల్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగికి గ్రామస్థాయి పర్యటన కీలకం

ఉద్యోగుల జీవితంలో గ్రామస్థాయి పర్యటన చాలా ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు.జిల్లాలోని పలు గ్రామాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై పది రోజులు పర్యటించేందుకు వచ్చిన ఉద్యోగులు కాటారం, రేగొండ మండలాల్లో పర్యటించి ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, పార్కులు, డంపింగ్ యార్డులు తదితర పథకాలను పరిశీలించారు. ముగింపు సందర్భంగా సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సెక్షన్ అధికారులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర బృందం సభ్యులు జిల్లాలోని కాటారం మండలంలోని గంగారం, నస్తూరుపల్లి, రేగొండ మండలంలోని రంగయ్యపల్లి, నారాయణపూర్ గ్రామాల్లో పర్యటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు కలెక్టర్‌కు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి పర్యటనలో గమనించిన అంశాలు, పర్యటన ఎలా ఉంది, ఏమేమి అంశాలు గమనించారని వారిని అడిగి తెలుసుకుని వారి నుండి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, ఆర్డీఓ మంగిలాల్ అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నవంబర్‌లో సాధించిన బొగ్గు ఉత్పత్తి 86శాతం, రవాణా 61శాతం

- డిసెంబర్ నెల ఉత్పత్తి లక్ష్యం ౭ 5.42 లక్షల టన్నులు

- ప్రెస్‌మీట్‌లో వివరాలు వెల్లడించిన జీఎం రాజేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



భూపాలపల్లి ఏరియా నవంబర్ నెల ఉత్పత్తి లక్ష్యం 4.41లక్షల టన్నులు కాగా 3.80 లక్షల టన్నులతో86 శాతం, రవాణా లక్ష్యం 4.41 లక్షల టన్నులకు గాను 2.70 లక్షల టన్నుల తో 61 శాతం సాధించిందని ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయంలో నెల వారి ఉత్పత్తి, ఉత్పాదకతపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏరియాలోని గనులు సాధించిన గణాంకాలు వెల్లడించారు. కేటీకే-1 ఉత్పత్తి లక్ష్యం 21,500 టన్నులకు గాను 15,945 టన్నులతో 74శాతం, కేటికె-5 ఉత్పత్తి లక్ష్యం 21,000 టన్నులకు గాను 17,664 టన్నులతో 84 శాతం, కే టికె-6 ఉత్పత్తి లక్ష్యం 15,400 టన్నులకు గాను 10,908 టన్నులతో 71 శాతం, కే టికె-8 ఉత్పత్తి లక్ష్యం 23,800 టన్నులకు గాను 16218 టన్నులతో 68 శాతం, కేటికే- ఓసి 2 ఉత్పత్తి లక్ష్యం 1,60,000 టన్నులకు గాను 1,56,974 టన్నులతో 98 శాతం, కే టి కే ఓ సి-3 ఉత్పత్తి లక్ష్యం 2 లక్షల టన్నులకు గాను 1,63 ,102 టన్ను లతో 82 శాతం సాధించా యని తెలిపారు. డిసెంబర్ నెలలకు గాను యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని 5.42 లక్షల టన్నులు, రవాణా లక్ష్యం 5.42 లక్షల టన్నులుగా నిర్దేశించిందని తెలిపారు. ఏరియాలో ఉత్పత్తి శాతాన్ని పెంచడానికి ఉద్యోగులందరూ సమిష్టిగా కృషి చేయాలని, రక్షణతో కూడిన ఉత్పత్తికి అందరూ సహకరించాలని, గైర్హాజరు శాతం తగ్గించాలని అధికారులకు సూచించారు.

ఎన్‌కౌంటర్ కాదు.. హింసించి చంపారు

మావోయిస్టు మధు భార్య మీనా

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ





ఇది ఎన్కౌంటర్ కాదని, నా భర్త మధును పోలీసులు పట్టుకొని చిత్రహింసలు పెట్టి హింసించి చంపారని తెలంగాణ రాష్ట్రం పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు మల్లయ్య అలియాస్ మధు భార్య మీన సోమవారం విలేకరులకు తెలిపింది. ఈనెల 1వ తేదీన చల్పాక అడవుల్లో ఏడుగురు మావోయిస్టులను పోలీసులు కాల్చి చంపిన విషయం తెలిసిందే. కాగా మృతదేహాలను మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు తరలించారు. సోమవారం ఉదయం మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించే ప్రక్రియ మొదలైంది. కాగా అందులో మధు భార్య మీన అతని అన్న రాజయ్యలు చూడడానికి ఆస్పత్రికి వచ్చారు. కాగా ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ముఖంపై చర్మం తప్ప శరీరంలో ఎక్కడ కూడా బొక్కలు కనబడడం లేదని, మొత్తం తుక్కుతుక్కు చేసి హింసించి చంపారని తెలిపారు. తల మొత్తం నుజ్జునుజుగా అయిందని. దగ్గర నుండే కాల్చి చంపినట్లు ఉందని తెలిపింది. హింసించి విషమిచ్చి చంపారా లేక మత్తుమందు ఇచ్చి అతి క్రూరంగా చంపారా అనేది అర్థం కావటం లేదని, అందులో ఒక మహిళ బట్టలను చింపేసి గొంతు కోసినట్టుగా ఉందన్నారు. రక్షణ కోసం ఎదురు కాల్పులు జరిపామని పోలీసులు చెప్పడం సమంజసం కాదన్నారు. ప్రస్తుత మంత్రి సీతక్క గతంలో కూడా మావోయిస్టు పార్టీలో పని చేసింది కదా ఇలాంటి బూటకపు ఎన్కౌంటర్లకు ఎలా మద్దతు తెలుపుతుందని మీనా ప్రశ్నించింది.

బూటకపు ఎన్‌కౌంటర్లకు ప్రభుత్వం బాధ్యత వహించాలి : గొప్పొడి అంజమ్మ (అమరుల బంధుమిత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు)

ఇవి ముమ్మాటికి బూటకపు ఎన్కౌంటర్ లేనని ప్రభుత్వం దీనికి బాధ్యత వహించాలని అంజమ్మ తెలిపింది. ఎన్కౌంటర్ల ఫోటోలు చూసి చూడగానే ఇది బూటకపు ఎన్‌కౌంటర్లని హైకోర్టులో పిటిషన్ వేయగా జడ్జి ఫోరెన్సిక్ వైద్య నిపుణుల తో బంధువుల సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించాలని ఆదేశించారు. దాంతో పోలీసులు ఎంజీఎం నుండి ఫోరెన్సిక్ వైద్య నిపుణులను పిలిపించడం జరిగింది. కానీ పోలీసులు చెప్పిన విషయాలనే ఫోరెన్సిక్ నిపుణులు రిపోర్ట్ ఇచ్చే అవకాశం ఉంది. పట్టుకున్న మావోయిస్టులను సరెండర్ చేయకుండా చిత్ర హింసలను గురి చేసి చంపడం ఎలాంటి ప్రజా స్వామ్యం మో సీఎం రేవంత్‌రెడ్డిని మా సంఘం తరపున ప్రశ్నిస్తున్నాం. మరిన్ని సైనిక క్యాంపులు ఏర్పాటు చేసి మావోయిస్టులను అందర్నీ హతవ ార్చాలని ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. ఇవి నిజంగా ఎదురు కాల్పుల్లో వీళ్ల చనిపోలేదని ఎక్కడో పట్టుకొని హింసించి అతి క్రూరంగా చంపినట్లుగా శవాలను చూస్తే తెలుస్తుందని ఆమె పేర్కొంది. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో శృతి, సాగర్ ఎన్కౌంటర్లను నిరసిస్తూ మేధావులు ప్రజా సంఘవాదులు నిరసనలు తెలిపి ప్రభుత్వాన్ని వ్యతిరేకించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని పుటకపు అన్ కౌంటర్లకు మద్దతు తెలుపుతుందని ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం ఆలోచించాలన్నారు. బూటకపు ఎన్కౌంటర్లను నిలిపివేయాలని సైనిక క్యాంపులను ఎత్తివేయాలని మతులకు జోహార్లు అర్పించింది.

గ్రామీణ రోడ్లకు మహర్దశ

ముమ్మరంగా కాటాపూర్ సీసీ డబుల్‌రోడ్డు పనులు

నవతెలంగాణ-తాడ్వాయి



మండలానికి అను సంధానంగా ఉండేలా అంతర్గత రోడ్లు, గ్రామాలలోని రోడ్లకు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి సంక్షేమ శాఖ మంత్రి సీతక్క గ్రామాల అభివద్ధి కొరకు కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్లకు శంకుస్థాపనలు చేశారు.మండలంలో రోడ్డు వెడల్పు, అంతర్గత రోడ్లు ముమ్మరంగా సాగుతున్నాయి. అందులో భాగంగా కాటాపూర్ ఎక్స్ రోడ్డు (క్రాస్ రోడ్డు) నుండి బస్టాండ్, సేల్స్ డిపో వరకు 6.4 లక్షల తో, 7 మీటర్ల డబల్ సీసీ రోడ్డు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గతంలో సింగిల్ రోడ్డుతో ఇబ్బందిగా ఉండేది. ఇప్పుడు డబల్ సిసి రోడ్డు పనులన పంచాయతీ రాజ్ (పి ఆర్) డి ఈ ధర్మేందర్, ఏఈ లు దగ్గర ఉండి సీసీ రోడ్డు పనులను నిర్మిస్తున్నారు. గతంలో ఈ సీసీ రోడ్డు సింగిల్‌గా ఉండడం వల్ల రహదారి కొద్దిగా ఇబ్బందులు ఏర్పడేది. నిధులు మంజూరు చేయగా డబల్ రోడ్డు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పిఆర్‌డిఈ, ఏఈ, పంచాయతీ కార్యదర్శి భాగ్యరాణి లు దగ్గరుండి సిసి రోడ్డు పనులను పూర్తి చేస్తున్నారు. పనులను డిఇ సంతప్తి వ్యక్తం చేశారు. గతంలో సింగిల్ రోడ్డు తో ఇబ్బంది ఉండేది. ఇప్పుడు డబ్బుల్ సిసి రోడ్డు వేస్తుండడంతో రహదారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రిలేటిక్ అడాప్షన్ ప్రక్రియపై అవగాహన

నవతెలంగాణ-ములుగు

రక్తబ్బంబంధీకుల పిల్లాలను ఎవరైనా దత్తత తీసుకోవాలనుకుంటే తప్పకుండా రిలేటిక్ అడాప్షన్ ప్రక్రియ ద్వారా మాత్రమే దత్తత తీసుకోవాలని అప్పుడే దత్తత తీసుకున్న తల్లి తండ్రులకు, ఆ బిడ్డకు చట్టపరమైన హక్కులు వర్తిస్తాయని జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ జ్యోతి అన్నారు. జిల్లా బాలల పరిరక్షణ వారి ఆధ్వర్యంలో సోమవారం మల్లంపల్లిలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో మెడికల్ ఆఫీసర్స్‌కు, జిల్లాలోని యోగా టీచర్లకు ఏఎన్ఎమ్స్, ఆశా వర్కర్లకు, ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి సోషల్ వర్కర్ జ్యోతి, చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్వైజర్ విక్రమ్, పంచాయతీ సెక్రెటరీ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో దత్తతపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా సమాజంలో ఎంతో మంది వివాహం జరిగి చాలా సంవత్సరాలైనా కూడా సంతానం లేకుండా బాధపడుతున్నారని, కావున చట్ట బద్ధమైన ప్రక్రియ ద్వారానే దత్తత తీసుకోవాలని లేనిచో జైలు శిక్ష, జరిమానా ఉంటాయని తెలిపారు. దత్తత ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలు వివరిస్తూ మార్గదర్శకాలు అందించారు.డైలీ హెల్ప్ లైన్ సూపర్వైజర్ విక్రమ్ మాట్లాడుతూ , బాల్యవివాహాలు చేయడం వల్ల పిల్లల జీవనానికి కలిగే అనర్థాల గురించి చర్చించారు. బాల్యవివాహాల నివారణ కోసం అందరూ కలిసి చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ప్రజల్లో చైతన్యాన్ని కలిగించి పిల్లల హక్కులను రక్షించే దిశగా పునరుద్ధరణ చర్యలకు నాంది పలికింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. ఆయుర్వేద డాక్టర్, ఏఎన్ఎం,ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.



ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్. మహేందర్‌జీ

నవతెలంగాణ-ములుగు



ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్. మహేందర్ జీ. అధికారులకు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జీ., ఆర్డీఓ వెంకటేష్ తో కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ శాఖ-19,పెన్షన్లు-1,ఇందిరమ్మ ఇండ్లు-5,ఉద్యోగ ఉపాధి కొరకు-6,ఇతర శాఖలకు సంబంధించినవి-23,మొత్తం 54 దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను సంబంధిత అధికారులకు సమావేశ మందిరంలోనే అందించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ దేవ్ రాజ్, సిపిఓ ప్రకాష్, డిసిఓ సర్దార్‌సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఈడి తుల రవి, తదితరులు పాల్గొన్నారు.

గురుకులాలపై బీఆర్ఎస్ దుష్ప్రచారం మానుకోవాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్

నవతెలంగాణ-ములుగు



గురుకులాలపై బీఆర్ ఎస్ పార్టీ నాయకులు దుష్ప్రచారం చేయడం మాను కో వాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింత నిప్పుల భిక్షపతి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయగా బానోత్ రవిచందర్ హాజరై మాట్లాడారు. ఆదివారం ఉదయం ములుగు మండలం జాకారంలోని బాలుర గురుకులంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు పబ్లిసిటీ చేసుకోవడానికి హడావిడి చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కావాలని ప్రభుత్వం, మంత్రి సీతక్క మీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు అతి ఉత్సాహాన్ని తగ్గించుకోవాలని, లేకుంటే మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, జిల్లా ఉప అధ్యక్షుడు పల్లె జైపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిరుపతి, పిఎసిఎస్ చైర్మన్ చిక్కుల రాములు,ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి అనిల్, పట్టణ కాంగ్రెస్ ఉప అధ్యక్షుడు బోడ సతీష్,పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏళ్లావుల అశోక్ యాదవ్, సీనియర్ నాయకులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థికి బుక్స్ బహుకరణ

నవతెలంగాణ- ములుగు

ములుగు మెడికల్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న పర్వతగిరికి చెందిన వైద్య విద్యార్థి భూక్య కవితకు కళాశాల డాక్టర్ కిషోర్ పూజారి సుమారు రూ.1000 విలువ చేసే బుక్స్‌ను సోమవారం బహుకరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌లాల్, ప్రొఫెసర్ డాక్టర్ సుధాకర్, డాక్టర్ లక్ష్మి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ విజయ్‌లు డాక్టర్ కిషోర్ పూజారిని అభినందించారు.

నవతెలంగాణ 7
మహబూబాబాద్
మంగళవారం డిసెంబర్ 03, 2024 www.navatelangana.com

మండలస్థాయి గణిత ప్రతిభా పరీక్ష
జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక



నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ గణిత ఫోరంఆధ్వర్యంలో ఖిలావరంగల్ మండలస్థాయి ప్రతిభా పరీక్ష మండలంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల రంగశాయిపేటలో సోమవారం నిర్వహించారు. మండల స్థాయి ఆంగ్ల మాధ్యమం విభాగంలో ఎం.నిశ్చల్, కార్తికేయ, డి.శివప్రియ, కె.అభిరామ్‌లు, తెలుగు మాధ్యమంలో యూ.పూజిత, పి.రవళి, అఫ్రిన్, రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో యూ.సింధు, డి.శివప్రియ, ఎ.సాత్విక్‌లు ప్రతిభ కనబరిచారు. వీరు మరల జిల్లాస్థాయిలో పోటీల్లో పాల్గొంటారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి, వరంగల్ జిల్లా తెలంగాణ గణిత ఫోరం ప్రెసిడెంట్, ఎం.శ్రీనివాస్, మండల బాధ్యులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు గుండు వేణు, వి.లావణ్య, ఉపేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఆర్‌డీఎఫ్ విద్యార్థులు



నవతెలంగాణ-పర్వతగిరి

రంగారెడ్డి జిల్లా కొల్లూరులో జరిగిన 44వ ఎన్‌టీపీసీ సీనియర్ ఆర్చరీ రాష్ట్రస్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీలలో వివిధ రాష్ట్రాల నుండి సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈవిభాగంలో పర్వతగిరి మండలంలోని కల్లెడ ఆర్‌డీఎఫ్ అర్చరి అకాడమీ నుండి విద్యార్థులు 8 మంది పాల్గొని జాతియస్థాయికి ఎంపిక అయ్యారు.వీరు ఈ నెల 15 నుండి 21 వరకు వరకు జార్ఖండ్‌లో జరగబోయే జాతీయస్థాయిలో పాల్గొనబోతున్నారు. .ఈసందర్భంగా కళా శాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్, కోచ్ రేణు మండల్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపక బృందం అభినందనలు తెలుపారు.

కార్మికుల శ్రమ దోపిడీని అరికట్టాలి
ఎఐఎఫ్ టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మోడం మల్లేశం



నవతెలంగాణ-నల్లబెల్లి

కార్మికుల శ్రమ దపిడిని అరికట్టాలని, హమాలి కూలిరేట్లను పెంచాలని సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఎఐఎఫ్‌టీయూ నాయకులు, హమాలి కూలీలు. హమాలి వర్కర్స్ యూనియన్ అనుబంధం మండల కార్యవర్గం ఆధ్వర్యంలో పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీ కూలీరెట్లు పెంచాలని ఎఐఎఫ్‌టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మోడం మల్లేశం అన్నారు. కార్మికులు పనిచేసే ప్రదేశాలలో తాగునీరు, విశ్రాంతి షెడ్లు, మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలను కల్పించాలని, 50 సంవత్సరాల నిండిన ప్రతి హమాలీ కార్మికుడికి నెలకు రూ.5వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్ల పైడి మిల్లు, హమాలి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు, నాయకులు ఐలయ్య, సాగర్, రవి, భిక్షపతి, దేవరాజు, ప్రశాంత్, మధు, రవి, లింగయ్య కుమార్, అశోక్, అఖిల్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

మాక్ గ్రామపంచాయతీ ఎలక్షన్‌పై అవగాహన



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలం లోని ఝల్లి హైస్కూల్ విద్యార్థులకు మాక్ గ్రామపంచాయతీ ఎలక్షన్‌పై అవగాహన కల్పించారు. సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండలవిద్యాశాఖాధికారి బైరి సరళ అధ్యక్షతన ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండలపరిషత్ అభివృద్ధి అధికారి నల్లా శ్రీవాణి హాజరై మాట్లాడారు. విద్యార్థులు గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ ఓటింగ్ విధానం పై అవగాహన కలిగి ఉండాలని తెలుపుతూ, ఓటు హక్కును తల్లిదండ్రులు వయోజనులు వినియోగించుకునే విధంగా చేయాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకు ఓటింగ్ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు గ్రామపంచాయతీ ఎన్నికలపై పూర్తి అవగహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుల్లూరి జగన్మోహన్, వెంకటేశ్వరరావు, నాగేంద్ర చారి, సరితా, అశోక్, అనిత, శైలజ, పద్మ, భిక్షపతి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ బాలుడి మృతి...


నవతెలంగాణ- చెన్నారావుపేట



చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రామన్నకుంట తండాకు చెందిన గుగులోతు భాస్కర్ కుమారుడు తరుణ్ తేజ్(6)ను బైక్ పై వైద్యం కోసం అమీనాబాద్ గ్రామానికి తీసుకెళ్లి తిరిగి రామన్న కుంట తండాకు వస్తుండగా నెక్కొండ నుండి నర్సంపేట వైపుకు వస్తున్న టాటా ఏసీ వాహన డ్రైవర్ అజాగ్రత్తగా వాహనం నడపడం వలన ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టడంతో తండ్రి, కొడుకులకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం హన్మకొండలోని రోహిణి ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. బాలుడి తండ్రి ప్రస్తుతం ఆస్పరతిలో చికిత్స పొందుతున్నాడు.బాలుడి తల్లి ఫిర్యాదు మేరకు అజాగ్రత్తగా వాహనం నడిపి ప్రమాదానికి కారణమైన వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేష్‌రెడ్డి తెలిపారు.

బాధితుడికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ - పర్వతగిరి



మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన బొంపల్లి వేణుగోపాలరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధప డుతున్నారు. ఈక్రమంలో సోమవారం కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు ఆయనకు ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోతు భాస్కర్ నాయక్, నాయకులు లచ్చు నాయక్, పోకల శంకర్, దుర్గేష్, కొత్తపెల్లి రాకేష్, వసంతం, కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన నాయకులు

నవతెలంగాణ-నెల్లికుదురు



హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని మినిస్టర్ కోటర్స్‌లో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్‌లను పీఏసీఎస్ డైరెక్టర్ జెల్లా మల్లయ్య, నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగాబొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే మహబూబాబాద్ నియోజకవర్గ అభివృద్ధిలో ముందుంచేందుకు మీ వంతు సహకారాలు అందించాలని కోరినట్లు తెలిపారు.

ఆటో డ్రైవర్స్‌కు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

డిసెంబర్ 7న ఆటోల బంద్ పోస్టర్ ఆవిష్కరణలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆటోడ్రైవర్స్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. సోమవారం తొర్రూర్‌లో మహాత్మ పూలే విగ్రహం ఎదురుగా డిసెంబర్ 7న జరుగు ఆటోల బంద్‌కు సంబంధించిన పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలో మహిళలు ఉచిత బస్



ప్రయాణం వల్ల ఉపాధి కోల్పోతూ ఫైనాన్స్ కట్టలేక దివాలా తీసిన ఆటో డ్రైవర్స్‌కు రూ.12 వేల సాయం చేస్తానన్న హామీ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మోటార్ వాహన కార్మికులకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి వారిని ఆదుకో వాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఖాళీలను భర్తీ చే యకపోవడంతో చదువుకున్న నిరుద్యోగ యువ కులు బతుకుతెరువు కోసం ఆటో డ్రైవర్లుగా మారి కుటుంబాలను పోషించుకుంటున్నారని, వీరిలో అత్యధిక మంది దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల పేదలేనని, వారిని ఆదు కోకపోతే ఆత్మహత్యలు మరింత పెరిగే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా అనేక ఆటో సంఘాలు జేఏసీగా ఏర్పడి డిసెంబర్ 7న జరుప తలపెట్టిన ఆటోల బంద్ కార్యక్రమానికి ప్రజలు సహకరి ంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈడిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో టీయూసీఐ జిల్లా నాయకులు మంగళపల్లి ప్రసాద్, ఆటో యూనియన్ నాయకులు చిలక మల్లేష్, యాకూబ్ నాయక్, దినేష్, యాకయ్య, ప్రభు, సుధాకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీలో చేరిక

నవతెలంగాణ-బయ్యారం:

సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మాజీ నాయకులు భూక్య లక్ష్మణ్ సోమవారం సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో (చంద్రన్న వర్గం) పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కే.మదార్ మాట్లాడుతూ భూక్య లక్ష్మణ్ పార్టీలో గతంలో పూర్తి కాలం కార్యకర్తగా, రైతు కూలి సంఘం మండల కార్యదర్శిగా పనిచేశారన్నారు. ఈమధ్యకాలంలో అనివార్య కారణాల వలన పార్టీకి దూరంగా ఉండడం జరిగిందని తెలిపారు. మరల తిరిగి పార్టీలో చేరడం చాలా ఆహ్వానించదగ్గ విషయమన్నారు. సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాజకీయ సిద్ధాంత వెలుగులో పనిచేస్తూ నమ్మిన సిద్ధాంతం కోసం ప్రతిఘటన ఉద్యమాలను, ప్రజా పోరాటాలను ఈజిల్లాలో నిర్వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రజా పోరాటాలను చూసి జిల్లాలో అనేక మంది ఇతర పార్టీల నుండి సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ (చంద్రన్న వర్గం) పార్టీలో చేరడం కోసం ముందుకొస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో జిల్లాలో అనేక ప్రజా సమస్యల పై అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందరం ఐక్యంగా కలిసికట్టుగా పనిచేసే పార్టీని బలోపేతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు సనప పొమ్మయ్య, ఎస్‌కే.బాబన్న, ఉపేందర్, నాయకులు భాస్కర్ రెడ్డి, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



కేసముద్రం మండలం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మాద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం ప్రాంగణంలో కేస ముద్రం, ఇనుగుర్తి మండలాల్లోని వివిధ గ్రామాల విశ్వబ్రా హ్మణ సంఘం సభ్యులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈసమావేశాన్ని ఉద్దేశించి కేసముద్రం మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామడుగు వెంకటాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ కుల సంఘం సభ్యులందరూ కూడా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం కొరకు దరఖాస్తు చేసుకొని ఇట్టి పథకాన్ని సద్వినియోగపర్చుకోవాలని,ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి సభ్యుడికి ఐదు రోజుల నుండి ఏడు రోజుల వరకు ప్రతి సభ్యుడికి శిక్షణ తరగతులు ఉంటాయని శిక్షణ సమయంలో రోజు ఒక్కంటికి ప్రతి సభ్యుడికి రూ.500 స్టయిఫండ్ కూడా ఇవ్వడం జరుగుతుందని, .శిక్షణ పొందిన ప్రతి సభ్యుడికి ఉచితంగా రూ.15వేల విలువ గల కుల వృత్తి పనులకు సంబంధించిన పనిముట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.. శిక్షణ పొందిన ప్రతి సభ్యుడికి బ్యాంకు ద్వారా మొదటిసారి రూ.లక్ష వరకు రుణం ఇవ్వడం జరుగుతుందని, ఇట్టి రుణానికి కేవలం 40 పైసల వడ్డీ మాత్రమే చెల్లించవలసి ఉంటుందని, 18 నెలల వరకు తీసుకున్న రుణాన్ని మొత్తం కూడా బ్యాంకుకు తిరిగి చెల్లించవలసి ఉంటుందన్నారు. కావున ప్రతి సభ్యుడు ఈపథకాన్ని ఉపయోగించుకొని ప్రతి సభ్యుడు కూడా ఆర్థికంగా ఎదగాలని కోరారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

నవతెలంగాణ-గార్ల:

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని పలు వీధులలో మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా పలు విధులలో డ్రెయినేజీ పూడికతీత పనులను ఎంపీడీవో మంగమ్మ, పంచాయతీ కార్యదర్శి కిషన్ నాయక్‌లు స్వయంగా పంచాయతీ కార్మికులు చేస్తున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. డ్రైనేజీలలో మురుగునీటి నిల్వలు లేకుండా, చెత్త చెదారం లేకుండా పరిశుభ్రంగా పనులు చేయాలని, కార్మికులకు సూచనలు చేశారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుధ్య పనులు చేపట్టాలని ఎంపీడీవో మంగమ్మ సూచించారు.

'గురకుల బాట'తో ప్రభుత్వ వెన్నులో వణుకు
ఆర్‌ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న

నవతెలంగాణ-ములుగు

బీఆర్‌ఎస్ పార్టీ తలపెట్టిన గురుకుల బాట ప్రభుత్వం వెన్నులో వణుకు పుట్టిస్తోందనీ బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న అన్నారు.బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, భూక్య జంపన్న, బడే నాగజ్యోతి పార్టీ సీనియర్ నాయకులు గోవింద్ నాయక్, బిఆర్ఎస్వి ప్రతినిధులు జాకారంలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో పర్యటించి, విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు అన్నంలో పురుగులు ఉన్నాయని, దోమలు కుడుతున్నాయని, నాణ్యమైన ఆహారం కరువైందని అనేక సమస్యలు తమతో చెప్పుకున్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా బీఆర్‌ఎస్ పార్టీ నాయకత్వం గురుకులాల సమస్యలు వెలికితేయడంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు.

బాలజ్యోతి హైస్కూల్‌లో.. మాక్ ఎలక్షన్స్..

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గ వివేకానంద కాలనీలోని బాలజ్యోతి హైస్కూల్ లో సోమవారం ప్రజాస్వామిక పద్ధతిన ఎన్నికల విధానం అనే అంశంపై మాక్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పొన్నోజు చక్రపాణి మాట్లాడుతూ ఎన్నికలలో పదో తరగతి నుండి వివిధ పార్టీల గుర్తులతో (సింహం, పిడికిలి, కాగడ) రామోజు రక్షిత, సాంబారి అనూరుప్, మారోజు వంశీకృష్ణ ప్రత్యర్థులుగా పోటీ చేసినట్లు తెలిపారు. ఓటర్లుగా 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులు తమ ఆధార్ కార్డు ఆధారంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల అధికారులుగా వివిధ పార్టీల ఏజెంట్లుగా వాలంటీర్లుగా తొమ్మిదవ తరగతి విద్యార్థులు వ్యవహరించారు. మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు చేయగా సింహం గుర్తుపై పోటీ చేసిన రామోజీ రక్షిత్ 50 ఓట్లు, పిడికిలి గుర్తుపై పోటీ చేసిన సాంబారి అనురూప్ 64 ఓట్లు సాధించగా, కాగడ గుర్తుపై పోటీ చేసిన మారోజు వంశీకృష్ణ అత్యధికంగా 100 ఓట్లతో ఘన విజయం సాధించారు. విజయాన్ని సాధించిన అభ్యర్థిని పాఠశాల యజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య ఎన్నికల విధానం ఒక గొప్ప ప్రాజెక్టుగా ప్రత్యక్షంగా విద్యార్థులకు అవగాహన కలుగుతుందని పాఠశాల ప్రిన్సిపల్ పొన్నోజు దేవిక తెలిపారు.

కుష్టు వ్యాధిని నిర్మూలించాలి
డాక్టర్ గుగులోతు రవి



నవతెలంగాణ-మరిపెడ

కుష్టివ్యాధి గ్రాహస్తులను గుర్తించి, నిర్మూలన కోసం కృషి చేయాలని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని పురుషోత్తమాయగూడెం సబ్ సెంటర్ నుండి కుష్టువ్యాధి నిర్మూలన సర్వే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం లో భాగంగా కుష్టు వ్యాధిగ్రాస్తుల గుర్తింపు ఉద్యమం డిసెంబర్ 2 నుండి డిసెంబర్ 15 వరకు నిర్వహించాలని ఆయన కోరారు. ప్రతి ఆశ కార్యకర్త, ఏఎన్ఎంలు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ప్రతి రోజు లెప్రసీ లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలని డాక్టర్ సూచించారు. కుష్టు వ్యాధి చికిత్స అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఉచితముగా మందులు లభిస్తాయని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ సుదర్శన్, ఆచార్యులు, ఎఎన్ఎంలు పద్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 7న ఆటోల బంద్ కు సహకరించాలి

నవతెలంగాణ-నెల్లికుదురు



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్స్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. మండలంలోని ఆలేరు స్టేజి వద్ద డిసెంబర్ 7న జరుగే ఆటోల బంద్ పోస్టర్లు విడుదల చేసే కార్యక్రమాన్ని సోమవారం నినిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా అనేక ఆటో సంఘాలు జేఏసీగా ఏర్పడి డిసెంబర్ 7వ జరుప తలపెట్టిన ఆటోల బంద్ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈడిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు సట్ల నరేష్ నాయకులు కోరి శ్రీనివాస్, ముత్తయ్య, అమీర్, జలంధర్, సాయిలు, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాల బాలురలో వైద్య శిబిరం
విద్యార్థులకు మందులు పంపిణీ..



నవతెలంగాణ-గూడూరు

అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి.యమున ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈవైద్య శిబిరంలో 62 మంది విద్యార్థులకుగాను 36 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి కావలసిన మందులను అందజేశారు. తరువాత ఆశ్రమ పాఠశాలలోని కిచెన్ స్టోర్ రూమ్, డార్మెంటరీ, మరుగు దొడ్లను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. . ఈవైద్య శిబిరంలో పల్లె దావఖాన డాక్టర్ ప్రతిభ, పాఠశాల ప్రిన్సిపాల్ ఈసం సుధాకర్, వార్డెన్ సురేందర్,హెచ్ఈఓ లోక్యానాయక్, సూపర్‌వైజర్ గణేష్, హెల్త్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా ధనసరి రమేష్ ఎన్నిక

నవతెలంగాణ-గూడూరు

టీఎస్ యూటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా ధనసరి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కురవి మండలంలో జరిగిన జిల్లా మహాసభలో టీఎస్ యూటీఎఫ్‌లో ఎన్నిక జరిగింది. మండల మండలంలో జడ్పీహెచ్ఎస్ అయోధ్య పురం పాఠశాలలో గణిత ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ధనసరి రమేష్‌ను జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందున టీఎస్ యుటిఎఫ్ గూడూరు మండల శాఖ పక్షాన మండల అధ్యక్షులు దెబ్బకట్ల రమేష్, ప్రధాన కార్యదర్శి తేజావతి రవీందర్, ఉపాధ్యక్షులు సదరం దేవేందర్, చర్ప సుభద్ర, ఆర్థిక కార్యదర్శి ఎం. రాజులు శుభాకాంక్షలు తెలియజేశారు

రాంగ్ రూట్‌లో వాహనాలు నడిపితే కఠిన చర్యలు
పస్రా ఎస్సై కమలాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

తప్పుడు మార్గంలో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు అని పస్రా ఎస్సై ఏ కమలాకర్ అన్నారు. సోమవారం మండలంలోని కోటగడ్డ క్రాస్ వద్ద ఎస్సై పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. ఇందులో భాగంగా వాహనాలను సరియైన మార్గంలో నడపాలని. తప్పుడు మార్గంలో వాహనాలను నడపరాదని వాహనదారులకు సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. పలువురు వాహనదారులకు నిబంధనల గురించి వివరించారు.

దళారుల మధ్యవర్తుల దందాను అరికట్టాలి..
సీపీఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ



నవతెలంగాణ-మరిపెడ

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మధ్య దళారీల వ్యవస్థను అరికట్టాలని సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని నిలుకుర్తి గ్రామంలో పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ వరి పంట కోతకు వచ్చిన పంటను దళారుల నుండి కాపాడి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి బోనస్ ప్రకటించి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్నిఏర్పాటు చేసిందని తెలిపారు. నీలుకుర్తి కొనుగోలు కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సమితి ఉద్యోగి కాకుండా గ్రామంలో దళారిని అక్కడ నిర్వహణ బాధ్యత అప్పగించారని ఆయన ఆరోపించారు. అట్టి దళారిలు ఆసరాగా చేసుకొని అమాయకమైన రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ కింటాకు 6 నుండి 7 కేజీలు తరుగుతీస్తూ రైతులను నిరంతరం కేంద్రం చుట్టూ తిప్పుతూకొనేలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వివరించారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యుడు ముక్కోటి సాయి చరణ్, రైతులు బాల శ్రీను, మారగాని నరేష్, మారగాని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ మత్తు పదార్థాలపై జాగ్రత్తగా ఉండాలి



నవతెలంగాణ-నెల్లికుదురు

విద్యార్థులు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్, జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్‌లు అన్నారు. మండల కేంద్రంలో డ్రగ్స్ అభ్యసూడ్ పోస్టర్‌ను ఆవిష్కరించే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య సూచన మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించామన్నారు. డ్రగ్స్ అభ్యసూడ్ పోస్టర్స్ కళాశాల సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. విద్యార్థులు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు కవిరాజ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రామ్మూర్తి, సుధాకర్, బాబు, సతీష్, ప్రదీప్, లక్ష్మణ్, గౌరీ శంకర్ సైదా, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆల్‌ఇన్ వన్ బుక్స్ పంపిణీ



నవతెలంగాణ-ఇనుగుర్తి

మండలంలోని కోమటిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఆత్మకూరి వాగ్దేవి రాంగోపాల్ (యూఎస్ఏ) సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ ద్వారా విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలను సోమవారం పాఠశాలలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి మాట్లాడుతూ ఈ సమయంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలు ఉపయోగపడతాయన్నారు. ఈసందర్భంగా క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బలరాం, గోలి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లెందుల నరేందర్, సట్ల రంగయ్య మద్ది మాధవ్, దయాకర్ పీఈటీ మధుకర్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్‌లు పంపిణీ

నవతెలంగాణ-గార్ల:

పదవ తరగతి విద్యార్థులు రానున్న పబ్లిక్ పరీక్షలకు ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి ఉన్నత మార్కులతో ఉత్తీర్ణులు కావాలని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గంగావత్ వెంకన్న అన్నారు. మండలంలోని పెద్ద కిష్టాపురం జడ్పీఎస్ఎస్ పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ గైడ్‌లను సోమవారం పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం ఈపాఠశాల విద్యార్థులకు ఆల్‌ఇన్ వన్ గైడ్‌లను అందిస్తూ మంచి ఫలితాలు రావడానికి తన యొక్క సహాయ సహకారాలను అందిస్తూ పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తున్న వెంకన్నను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు చంద్రమోహన్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందిస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు.

మృతుని కుటుంబానికి నాయకుల పరామర్శ..
ఆర్థికసాయం అందజేత..

నవతెలంగాణ- పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన రంగు కరుణాకర్ ఇటీవల మరణించగా సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులతో కలిసి రూ.పదివేల ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ జూలపల్లి గంగాధర్ రావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భాస్కర్ నాయక్, నాయకులు లచ్చు నాయక్, బీసీ నాయకులు జంగ సాంబయ్య, పోకల శంకర్, చిర్ర శేఖర్, ఎస్సీ నాయకులు బొట్ల కనకరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

